B 102147

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 82 • హైదరాబాద్ 29 మార్చి, 1965 సోమవారం 4 పేజీలు 7 పైసలు స్థాపితం: 1926 రి. నెం. H 12

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	"	14 00
3 నెలలకు	"	7-00
విడికాపీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

విద్యుచ్ఛక్తి పరికరాల అవసరాలు

న్యూఢిల్లీ, మార్చి 28

చతుర్థ పంచవర్ష ప్రణాళికాకాలంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన, పరఫరా, పంపకాలకు అవసరమైన పరికరాలను గురించి ఉజ్జాయింపు కాపీ కా.. రూపొందించేందుకు కేంద్రప్రభుత్వం ఎనిమిదిమంది సాంకేతిక నిపుణుల తో ఒక సంఘాన్ని ఏర్పాటుచేసింది. చతుర్థ, పంచమ ప్రణాళికా కాలములో అవసరమైన భారీ పరికరాలను గురించి ఈసంఘం లెక్కలను తయారు చేస్తుంది.

శ్రీ అశ్వినీకుమార్ అద్భుత అనుభవాలు

కైరాన్ హత్యకేసులో నిందితుడు సుచాసింగ్‌ను నేపాల్‌లో పట్టుకొన్న పంజాబ్ డి. ఐ.జి.

న్యూఢిల్లీ, మార్చి 28

అత్యద్భుత ధైర్య సాహసాలు ప్రదర్శించి తనను స్వాధీనంలోకి తీసుకొనిన తక్షణమే పంజాబ్ పోలీసు డి. ఐ. జి. శ్రీ అశ్వినీకుమార్‌ను ఉద్దేశించి "మీరు అద్భుత విజయాన్ని సాధించారు" "నా గ్యాంగుకన్న మీదే అత్యంత శక్తి సామర్థ్యాలు ప్రదర్శించినదనీ, సుచాసింగ్ వ్యాఖ్యానించారని తెలియుచున్నది.

"పోలీసులకు తమ కర్తవ్య నిర్వహణలో జయాపజయాలనే భేదమేమీ ఉండదు అది నిరంతరం కొనసాగవలసిందే" "అయితే ఇప్పుడు ఇక్కడ "నారింజఛాయలేమీ లేవే" అని అశ్వినీకుమార్ చమత్కారంగా వ్యంగ్యధోరణిలో జవాబిచ్చారు. (శ్రీ కైరాన్ హత్య చేయడానికి ముందు నిందితులు నారింజ ఛాయలు తీసారు)

పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కయిరాన్ హత్యలో ముఖ్యపాత్ర వహించినట్టు తలచబడుచున్న సూచాసింగ్ అరెస్టు జరిగిన అద్భుత సంగతి సందర్భాలను నిన్న యిక్కడ ఆతనిని వేపాలులోనిమహేంద్రగర్‌లో అరెస్టుచేసిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ అశ్వినీకుమార్ విలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

శనివారం మధ్యాహ్నం ధనగర్హి నుండి నేపాలురాజధాని ఖాట్మండూకు హెలికాప్టర్‌లో తీసుకొని పోబడిన సూచాసింగ్ త్వరలోనే భారత ప్రభుత్వానికి అప్పగించబడగలడని కూడా ఆయన చెప్పారు.

సూచాసింగ్ పోలికలున్న వ్యక్తి మెరాయ్ ప్రాంతంలోనిరుద్రపూర్‌లో తిరుగుచున్నట్లు ప్రధాని శ్రీ లాల్ బహదుర్ శాస్త్రికి ఒక సైనికాధికారి ఫిబ్రవరి మూడవవారంలో లేఖ వ్రాశాడని, ఆలేఖ పంజాబ్ పోలీసుశాఖకు మార్చి 17నఅందజేయబడిందని,తనఅధ్యక్షతన పోలీసు బృందం మార్చి 21 న రుద్రపూర్ చేరిందని, ట్రాక్టరుమెకానిక్‌ల వేషాలు ధరించి తాము ఆప్రాంతంలో ఉన్న పొలాలలో వెదక నారంభించామనీ, సాయంత్రానికి సూచాసింగ్‌కు ఆతిథ్యమిచ్చిన వ్యక్తిని కలుసుకోగలిగామనీ, అతను సూచాసింగ్ అక్కడికి 25 మైళ్ళ దూరంలోఉన్న ఖాతిమా వెళ్లాడనిచెప్పాడని శ్రీ అశ్వినీకుమార్ వివరించారు.

తాము హుటాహుటిని అరాత్రి 10 గంటలకు ఖాతిమా చేరుకోగా, సూచాసింగ్ నేపాలు సరిహద్దువైపు వెళ్ళాడని తెలిసిందని, తాము వెంటనే రాత్రి 11-30 గంటలకు సరిహద్దునగల బంబాసా వంతెన చేరుకొని మహేంద్రనగర్‌కు లారీలో తీసుకొని అయబుదేరినామనీ, మహేంద్రనగర్‌లోని నేపాల్ పోలీసు అధికారులకు వర్తమానమంద జేయడానికి వ్యవధి లేకపోయిందనీ, దారిలో లారీ బురదలో కూరుకుపోగా తాము కాలినడకన పులులు తిరుగాడే భయంకర అడవి మార్గాన 12 మైళ్లు ప్రయాణంచేసి వెళ్లామనీ మూడు 2 గంటలకు మహేంద్రనగర్ చేరుకొని అక్కడి పోలీసువారిని కలియుటకై వెళ్ళగా "బాదిపోటు దొంగ లంటూ" అక్కడి కావలాదారు అరవనారంభించాడనీ, తమ బృందంలో కొందరు సూచాసింగ్‌ను అతడున్న దుకాణం పైభాగములో పట్టుకోడానికి వెళ్లారనీ, ఇంతలో గ్రామజనాభాసుమారు 800మంది, నేపాల్ పోలీసులు, సైనికులు అక్కడ గుమిగూడి తమపై నివాదాలు చేయసాగారనీ. తాము సూచాసింగ్ గదిలో ప్రవేశించగానే అతడు గొళ్ళితో తమపై కలియబడి పది నిమిషాల పోరాటం తరువాతపట్టుబడివాడనీ, తాము బయటికి రాగానే పరిస్థితి విషమించుట చూచి తమ ఆయుధాలు ఇచ్చివేసి, మట్టిలో తుంపరపడుతుండగా పోర్లా నాలుగు గంటల సేపు పడియుండవలసి వచ్చిందనీ, తామెవైపు చెప్పినప్పటికీ అక్కడివారూ జాతరుచేయలేదనీ, సోమవారం ఉదయము మహేందర్‌నగర్ డివిజనల్ కమిషనర్ నేపాల్ ప్రభుత్వంతో జరేటరు పనిచేయక పోవుటచే ఫోనులో మాట్లాడలేక తనచే భారత ప్రభుత్వంతో మాట్లాడమని ఆదేశించాడనీ, తాను సాయుధసైనికుల పహారాకింద తనకు పూరుచేరిఢిల్లీకివర్తమానం చించితమ ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని తెలిపానని. ఆ దినమంతా తమ బృందము ఒక చిన్నగదిలో ఆహారము గాని, నీరుగాని లేక అలమటించామనీ మంగళవారం ఉదయం పదకొండు గంటలకు ఖాట్మండూ నుండి వార్త అందగానే తమను విడుదలచేసి తమ వాణలు కోరారనీ శ్రీ అశ్వినీకుమార్ చెప్పారు.

ఏప్రిలు 1 నుండి నగరంలో రేషనింగు?

హైదరాబాదు, మార్చి 28

అనధికార స్థాయిలో ఏప్రిల్ మొదటి తేదీనుండి జంటనగరాల్లో ఆహారధాన్యాల రేషనింగు అమలుపెట్టబడ నున్నటు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియుచున్నది.

ప్రభుత్వ మీవిషయమై నిర్ణయము గైకొన్నట్లు, పథకముయొక్క రూపురేఖలు దిద్దబడుచున్నట్లు, కొన్నినెలల తర్వాత కలకత్తాలో వలెనే చట్టరీత్యా అమలు పరచబడ గలదని తెలియుచున్నది.

ఇప్పటినుండే ఇటువంటి కట్టుదిట్టమయిన చర్యలు గైకొనకపోతే రానున్న కొరత మాసాలలో పరిస్థితి అదుపులో నుండబోదని ప్రభుత్వము భావిస్తున్నట్లు, ఇటీవల పర్యటిన గడ్డు పరిస్థితిలో ధాన్యవ్యాపారులు వ్యవహరించిన తీరు ప్రభుత్వాన్ని ప్రస్తుత చర్యలకు పురికొల్పిందని తెలియుచున్నది.

ప్రస్తుతము అమలులోనున్న చౌకర్ కార్డుల పైనే ప్రతి కుటుంబానికి బియ్యం, గోధుమలు కోటాలు ఇవ్వబడగలవని, అప్పుడు ప్రస్తుతము బియ్యంలో జరుగుచున్న స్వేచ్ఛ వ్యాపారము నిషేధింపబడి, ప్రభుత్వ కంట్రోలులోనున్న 600 దుకాణాల్లోను, చవుకధర డిపోలల్లోను మాత్రమే ఆహారధాన్యాలు లభ్యమవగలవని తెలియుచున్నది.

"అసమర్థమైనకాపలాదారు వంటవాడు" శ్రీ రాజాజీ

కాంగ్రెస్ 17 ఏండ్ల పాలనపై ఉపమానాలు

డెన్కనాల్ (ఒరిస్సా) మార్చి 28

కాంగ్రెస్‌ను అసమర్థమైన వంటమనిషిగాస్వతంత్రపార్టీనాయకుడు శ్రీ సి.రాజగోపాలాచారి పోల్చారు.నరిగా వండరానిమనిషి వంటకై ఇచ్చినసేయినంతా పొయ్యి ముట్టించడానికే వాడి భోజనానికి మిగిల్చనట్టు దేశపుద్రవ్యాన్ని వినియోగిస్తున్నదని ప్రజలు ఓటిమి వహించాలని ముందు తరంవారికై త్యాగాలు చెప్పుచున్నదని విరన్నారు.

ఇక్కడ ఒకబహిరంగసభలో ప్రసంగిస్తూ గతపదిహేడు సంవత్సరాల కాంగ్రెసుపరిపాలన అసమర్థమైనదిగా నిరూపితమైనదని ప్రజాద్రవ్యం దుర్వినియోగం చేయబడు తున్నదని రాజాజీ తెలిపారు.

భారతసరిహద్దులలో జరిగిన చైనా దురాక్రమణను ప్రస్తావిస్తూ కాంగ్రెసు అసమర్థవమైన వంటవాడుగానే కాక నైట్ వాచ్‌మన్‌గా కూడా పనికిరాదని నిరూపితమైందన్నారు.

ప్రజలు ఇప్పటికే కాంగ్రెసు పాలన పట్ల చాలా ఓపికను ప్రదర్శించారని యువకులు ఇట్టి ఓపికను వదలివేసి వచ్చే ఎన్నికలలోనైనా కాంగ్రెసును ఓడించి స్వతంత్రపార్టీకి పాయంచేయాలని రాజాజీ కోరారు.

పరిశోధన కార్యకలాపాలకై నిధులనిరాకరణ

ఆర్థిక మంత్రిత్వ శాఖచే

న్యూఢిల్లీ, మార్చి 28

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనా మండలి 1965-66 సంవత్సరానికై కోరిన అదనపు నిధులు రూ. 4.87కోట్లను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇవ్వనిరాకరించినందువలన పరిశోధనా కార్యకలాపాలు ప్రగతి మందగించటమేకాక, ఇప్పుడు చేపట్టబడిన పలు ప్రణాళికలు దెబ్బతినగలవని మండలి వర్గాల ద్వారా తెలియుచున్నది.

దేశ పారిశ్రామికీకరణంలో ప్రముఖమైన, నిశ్చయాత్మకమైన పాత్ర వహించగలస్థితిని మండలి,దాని అనుబంధ జాతీయ పరిశోధనా శాలలు సాధించిన ప్రస్తుత తరుణంలో నిధులు అలభ్యము కావడము చాల నష్టదాయకమని, ఈవిషయమై కేంద్ర ఆర్థిక మంత్రికి నచ్చచెప్పటం జరిగిందని ఈవర్గాల వలన తెలియుచున్నది.

ఏటా 250టన్నుల మెగ్నీషియము ఉత్పత్తి చేయగల కర్మాగారము నెలకొల్పటము, "లెలివిజను" రిసీవర్లను తయారు చేయటము, జంతుసంబంధమైన రసాయన పదార్థాలను తయారు చేయటము ఈ పరిశోధన శాలలు దేవట్టిన పథకాలలో గలవు.

అంతరిక్ష పరిశోధనలకు బెలూన్ల ప్రయోగాలు

హైదరాబాదు, మార్చి 28

ఈ వారం ఇక్కడ ఊర్ధ్వ వాతావరణ పరిశీలనకు బెలూన్ అద్భుత ప్రయోగంతో భారత - అమెరికన్ శాస్త్ర బృందాలమధ్య అత్యున్నత సహకార భాగస్వామ్యాన్ని సాధించటము జరిగింది.

ఈ కార్యక్రమం శాలూకు రెండు బెలూన్లలో మొదటిదాన్ని ఇక్కడ ఆదివారంనాడు ఆకాశంలోకి పంపారు. ఇది యాభైలక్షల ఘనపుటడుగుల గాలిగుమ్మటం.ఇంతవరకుఇండియాలో ప్రయోగించబడిన శాస్త్ర పరిశోధన బెలూన్‌లలోకెల్లా ఇదే పెద్దది.

ప్రయోగము చక్కగా జరిగింది. హీలియం వాయువుతో నింపిన ఈ బెల్లని, పల్చని పాలిథిలిన్ బెలూన్ ఉదయమే భూమినుంచిలేచి 1,00,000 అడుగులు అంటే సుమారు 20 మైళ్ళ ఎత్తుకు వెళ్ళింది.

ఇదొక అంతర్జాతీయ కృషి. దీని సాంకేతిక పరిజ్ఞానం,బెలూన్ వాయువు అమెరికా నుంచి సరఫరా కాగా ఇందులోని శాస్త్ర పరికరాలను బ్రిస్టల్ యూనివర్సిటీ (బ్రిటన్) సహకారంతో కాశా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్‌వారుతయారుచేశారు.

ఈ శాస్త్ర పరికరాల బరువు ఒకటిన్న. వీటిలోప్రత్యేక ఫొటోగ్రాఫిక్ ప్లేట్లుఉన్నాయి. అంతఎత్తులో కాస్మిక్ కిరణధూళికి పరిశీలించటానికివి ఉద్దేశించబడినాయి.

ఈ బెలూన్ ఆకాశంలో సుదూర ప్రాంతాలు సంచారం చేసిన తరువాత కిందికి దిగింది.

హైదరాబాదులోనూ, గుల్బర్గాలోనూఉన్న రేడియో ట్రాకింగు కేంద్రాలు అనుక్షణం దీని ఉనికిని కనిపెడుతూఉన్నాయి. ఈ బెలూను పశ్చిమ దిశగా పయనించే కొలదీ, జీపు కారు ఒకటి అదివెళ్ళే మార్గాన్నను సరించింది. ఆజీపుకారులో ప్రయాణము చేసే శాస్త్రజ్ఞులు బెలూను ఉనికిని గురించి ఎప్పటికప్పుడు భూమిపై కేంద్రాలకు తెలుపుతూ వచ్చారు. అమెరికన్ ట్రాకింగ్ పైలట్ నిపుణునితో ఒక చిన్న విమానం కొద్ది ఎత్తులో ఈ బెలూన్‌ను అనుసరించి ప్రయాణము చేసింది.

వివిధ ట్రాకింగ్ కేంద్రాల మధ్య సమాలోచనలు జరిగిన అనంతరము, ట్రాకింగు విమానం మంచి చేయబడిన రేడియో ఆదేశం ద్వారా సాయంత్రము 5-30గంటలకు శాస్త్ర పరికరాల పేటిక బెలూనునుంచి వెరుచేయబడింది. ఆసమయంలో ఉన్న 20-30 మైళ్ళ గాలి వేగానికి బెలూను అరేబియా సముద్రంలోకి పోవటానికి ముందే ఈపని చేయటము జరిగింది. ఆ శాస్త్రజ్ఞుల ఈశాస్త్ర పరికరాల పేటిక మహారాష్ట్రలో పండరీపురం వద్ద ఒక గ్రామంలో దొరికింది. సోమవారం రాత్రికల్లా ఈ శాస్త్ర పరికరాల పేటికను, దాన్ని కిందికి దింపిన పెద్ద పారాచూట్‌ను హైదరాబాద్‌కు తీసుకు వచ్చారు.

ముఖ్య భారత శాస్త్రజ్ఞుడు డా ఆర్. ఆర్. దేనియల్, విజయవంతమైన ఈబెలూను యాత్రను గురించి చెబుతూ, ఇలాంటి భారీ బెలూన్‌ల ప్రయోగాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం ఒక్క అమెరికాలోనే లభించగలదన్నారు. అమెరికా చేసిన ఈఅమూల్య సహాయానికి ప్రతిఫలంగా అమెరికన్‌లు జరిపే సుదూర వాతావరణ ప్రయోగాలకు ఇండియాలో పెద్ద యెత్తున భూతల కేంద్ర, రికవరీ సౌకర్యాలను కలుగజేస్తున్నదని ఆయన చెప్పారు. ఇలాటి సహకార కార్యక్రమముకింద 1961లో హైదరాబాదులోజరిగిన బెలూన్ ప్రయోగ కార్యక్రమాన్ని గురించి ఆయన పేర్కొన్నారు. ఆ కార్యక్రమం ద్వారా కాస్మిక్ రేడియేషన్‌కు సంబంధించిన అపార సమాచారం సేకరించబడిందన్నారాయన.

ప్రెస్‌క్లబ్బు నూతన కార్యవర్గ ఎన్నికలు

శ్రీ ఆబిద్ అలీఖాన్‌చే రూ. 16 విరాళం

హైదరాబాదు, మార్చి 28

రాబోయే సంవత్సరములో కార్యకలాపాల్ని ద్విగుణీకృతం చేయాలని నేడిక్కడజరిగిన హైదరాబాదు ప్రెస్ క్లబ్బు వార్షిక సమావేశములో నిశ్చయించబడినది.

"సియాసత్"పత్రిక ఎడిటర్ శ్రీ ఆబిద్ అలీఖాన్ అధ్యక్షతన సమావేశం జరిగినది.కార్యదర్శినివేదికలో క్లబ్బు స్థానిక పత్రికా విలేఖరులలో సృజనాత్మక, వినోదాత్మక కార్యకలాపాలపట్ల ఆసక్తిని పెంపొందించటములో సఫలీకృతమయిందని పేర్కొనబడినది.

అధ్యక్షులచే ప్రకటించబడిన 116 రూపాయల విరాళాన్ని సభ్యులుహర్షధ్వానాలమధ్య స్వీకరించారు. పోషకులకు, జీవిత సభ్యులకు సభ్యత్వాన్ని కల్పిస్తూ క్లబ్బు నిబంధనావళికి సవరణ తేబడినది.

పదవి విరమణ చేస్తున్న కార్యదర్శి శ్రీ బి. సుదర్శన్ రెడ్డి క్లబ్బు కార్యక్రమాల్ని సమీక్షిస్తూ నివేదికను సమర్పించారు. శాసనసభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డికే ప్రారంభించబడిన క్లబ్బు ఓపిధరంగాల్లో గణుతి కెక్కిన ప్రముఖులనాహ్వానించి, ప్రత్యేక విలేఖరులతో ప్రస్తుతసమస్యలపై చర్చలు ఏర్పాటుచేసినది. క్లబ్బు ఆర్థికస్తోమతను పెంపొందింప చేయుటకై అవిరళ కృషి జరగాలని నివేదికలో కోరబడినది.

ఈసందర్భమున ఎన్నికలలో శ్రీ ఆబిద్ అలీఖాన్ తిరిగి అధ్యక్షులుగ ఎన్నికైనారు. శ్రీ జి. రామారావు (ఆంధ్రజ్యోతి) కార్యదర్శిగను, శ్రీ ఎస్.ఎస్. హైదరు (పి.టి ఐ) సహాయ కార్యదర్శిగను శ్రీ డి. యస్. గుప్త కోశాధికారిగాను ఎన్నుకో బడినారు. మెనేజిమెంటు కమిటీ సభ్యులు శ్రీయుతులు డి,నరసింహారావు (విశాలాంధ్ర), శ్రీ శ్రీనివాసరావు (ఆంధ్రభూమి) శ్రీ జి, యస్. వరదాచారి (ఆంధ్రభూమి), శ్రీ కె. యస్. సుబ్రమణ్యము (ఆంధ్ర జనత), శ్రీ ఎస్. భాస్కరరావు.

కార్యదర్శి శ్రీ జి, రామారావు వందనసమర్పణ గావించారు.

మద్రాసులోవృక్షశాస్త్ర పరిశోధన కృషి

మద్రాసు, మార్చి 28

అభివృద్ధికీ, విజ్ఞాన శాస్త్రానికీ అవినాభావ సంబంధం ఉన్నది. ఇండియాలో వ్యవసాయ శాస్త్రం విషయంలో ఇది బాగా గుర్తింపునకు వస్తున్నది. ప్రముఖ అమెరికన్ శాస్త్రజ్ఞుడు డా॥ జాన్ ఎస్. కార్లింగ్ ఈ అభిప్రాయం వెలిబుచ్చారు.

ఆహారం విషయంలో సంతృప్తికరమైన సమృద్ధతనుసాధించడానికి ఉత్పత్తిని పెంచుచోవలసిన తరుణంలో అటు పొలాల విషయంలోనూ, ఇటు పరిశోధనశాలల విషయంలోనూ శ్రద్ధచూపవలసిఉన్నది అంటే రైతులపట్ల శాస్త్రవేత్తలపట్ల శ్రద్ధచూపాలి అని ఆయన ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

ఇండియాలో వృక్ష శాస్త్రం బాగా అభివృద్ధి చెందిందని డా॥ కార్లింగ్ అన్నారు. మద్రాసు యూనివర్సిటి బాటనీ లేబొరేటరీ ఆయన మెచ్చుకున్నారు. వృక్షరోగ లక్షణ శాస్త్రం (పాథాలజీ) మొక్కల, విత్తనాలవృద్ధి శాస్త్రం (మైకాలజీ) విషయములో మద్రాసు లేబొరేటరీ విశిష్టమయిందన్నారాయన. పంటల తెగుళ్లగురించి తదితర మొక్కల గురించి యిక్కడ జరుగుతున్న పరిశోధనాకృషిని ఆయన ప్రశంసించారు.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం

హైదరాబాదు, మార్చి 28

నేడిక్కడ జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కార్యవర్గాన్ని నామినేట్ చేసే అధికారము పార్టీ నాయకునికి యిస్తూ తీర్మానించారు

ఉగాదినుండి "ఆంధ్రజనత" తెలుగు దినపత్రిక కాంగ్రెస్‌పార్టీ అధికార పత్రికగా పి. కి. ఆధ్వర్యంలో వెలువడ గలదనే విషయం సభ్యులకు తెలియజేస్తూ చందాదారులుగా చేరడము ద్వారానూ, చేర్పించడము ద్వారానూ తమపత్రిక అభివృద్ధికోసం పడవలసినదిగాకోరుచుకున్నట్టు తీర్మానించబడింది

గత వారంరోజులుగా తమపత్రిక శ్రీ లక్ష్మణదాసు ప్రచురణకర్తగానే వెలువడుతున్నది.

ప్రభుత్వ రంగంలోనే మరో 5 హోటళ్లు ఢిల్లీలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 28

ఇప్పుడు ఉన్నటువంటి "అశోకా" "అవన్" కాక భారత రాజధాని నగరములో ప్రభుత్వరంగములోనే మరో ఐదు హోటళ్ళు త్వరలో ప్రారంభింపబడనున్నట్టు తెలుస్తున్నది.

ఈ కొత్త హోటళ్ళలో 240 పడకల సౌకర్యంకలది ఒకటి మింటో రోడ్డులోను, 300 పడకల సౌకర్యంగలది "అవన్" అశోకా రోడ్ వద్ద మూడవది లింక్ రోడ్‌లోనువర్క్స్ హౌసింగ్ మంత్రిత్వశాఖచే నెలకొల్పబడనున్నవి. మిగతా రెండు నిర్మాణానికి స్థలనిర్ణయము ఇంకా అవుగలేదు.

కరీంగంజ్ ప్రాంతంలో పాకిస్తాన్ కాల్పులు ఇంకా కొనసాగుచున్నవి

—అధికార వార్తలవెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28

కరీంగంజ్ సరిహద్దుగట్ట లాతిల్లా దుమాఖారి ప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు ఇప్పటికీ కాల్పులు జరుపుతూనే ఉన్నారని నేడిక్కడ అధికారికంగాతెల్పింది.

కరీంగంజ్ సరిహద్దు ప్రాంతంలోని ఉమాపతి గ్రామంవద్ద కొందరు పాకిస్తానుకు చెందినవారు సరిహద్దును అతిక్రమించిన మన భూభాగములో ప్రవేశించి అక్కడ ఒక పొలాన్ని దున్నడానికి ప్రయత్నించారని మరొక అధికారవార్త తెలుపుతున్నది. కాని తీవ్ర వర్షం ప్రారంభమవగానే ఈ దురాక్రమణదారులు కాల్పులు విరమించారు.

స్వర్ణకారుల నిరశన వ్రత విరమణ

హైదరాబాదు, మార్చి 28

రాష్ట్ర శాసనసభా భవనాలముందు నిన్నటినుండి నిరశనవ్రతం పూనిన స్వర్ణకారుల ప్రతినిధులు నేటి సాయంత్రము తమ దీక్షను విరమించారు. ముఖ్యమంత్రి హామీ ఫలితంగా వారి చర్యను గైకొన్నారు.

అంతకుముందు సుమారు 1500 మంది స్వర్ణకారులు గౌలిగూడాలోని ఒక డిపోనుండి ఊరేగింపుగా జయభేరి ముఖ్యవీధుల ద్వారా ముఖ్యమంత్రి అధికార నివాసంవద్దకు వెళ్ళారు. సాయంత్రం 3 గంటలకు ఈ సంఘ ప్రతినిధులకు యిచ్చిన ఇంటర్వ్యూలో వీరి ఇబ్బందులను సాకల్యముగా విని వాటిని పరిహరించేందుకు తగు చర్యలు గైకొనగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఇతరవిషయాలతోపాటు, స్వంత పూచి పైననే, 8 వేలరూపాయల వరకు వ్యక్తిగత రుణాలను స్వర్ణకారులకు మంజూరు చేయాలని వీరు కోరుతున్నారు.

సంధ్యారాణి
బాబూమూవీస్
19 1st మైన్ రోడ్
సి.ఐ.టి కాలనీ
మద్రాసు 4

మా వూళ్లో కొత్త సినిమా వచ్చినపుడల్లా అందులో నాకు బాగా నచ్చిన వేషాన్ని మా యింట్లో ప్రదర్శించేదాన్ని. మా నాన్నగారూ, అమ్మ, అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లూ, పదిహేనుమంది నాకు ప్రేక్షకులు. నేను ఏర్పాటుచేసినా బాలాబావుందంటూ బహుమతులిచ్చేవారు. 'తేనెమనసులు' చిత్రంలో శిక్షణ మొదలయాక కూడా బాబూమూవీస్ డైరెక్టరు, టెక్నీషియన్లు పాతికమంది, చుట్టూ కూచునేవారు. కానీ ఇక్కడ మెచ్చుకోడం బొత్తిగా లేదు. నా లోపాలు చెప్పి సాధించి, కోప్పడి, ఓనమాల దగ్గరనుంచి ఎన్నో నేర్పించారు. నేర్చుకోడం మొదలుపెట్టాక నేర్చుకున్నది ఒకటే? - నాకు తెలియనిది సముద్రమంత ఉందని —.... విద్యార్థినిగానే 'రేపు' తేనెమనసులు' చిత్రంలో 'సీత' భూమికలో మీ ఎదుట నిలబడుతున్నాను. మీ విమర్శల ద్వారా కూడా ఎంతో నేర్చుకుని వృద్ధికి రావాలని కోరుకొంటున్నాను. తప్పకుండా రాస్తారు కదూ—

సంధ్యారాణి

29-3-65

"ఇనుపరాతి పరిశ్రమ జాతీయీకరణ

హైదరాబాదు (పాంతం), మార్చి 28

భారతదేశంలో ఇనుపరాతి పరిశ్రమనంతటినీ జాతీయీకరణ చేయడానికి తొలిచర్యగా గోవాలోని విదేశీయుల సంస్థలను తక్షణం జాతీయము చేయవలసిన అంశం నిన్న యిక్కడ జరిగినటువంటి గని కార్మికుల సమావేశములో వక్కాణించబడినది.

అన్ని స్థాయిలలోనూ విద్యా సౌకర్యాల విస్తరణ

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 28

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 1964-65 సంవత్సరములో మామూలు కార్యకలాపాలను నిర్వహించడంతోపాటు వ్యవస్థా సంబంధమయిన కార్యకలాపాలలోనూ ఇతర చర్యల విషయంలోనూ గణనీయమైన అభివృద్ధిని సాధించినదని అమంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో వెల్లడించబడింది. ఆ వార్షిక నివేదికను నేడక్కడ విడుదల చేశారు.

ఆరు మొదలు పదకొండు సంవత్సరాలలోపు వయస్సుగల బాల బాలికలకు విద్యా సౌకర్యాలను విస్తరింపజేయడానికి నిరంతరకృషి కొనసాగించబడిందనీ, ప్రతిగంగా ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థుల చేరిక తృతీయ పంచవర్షీయ ప్రారంభంలో ఆశించిన దానికంటె యెక్కువగా ఉన్నదనీ, తృతీయ పంచవర్షీయ కాలానికి మూల లక్ష్యమయిన 152.95 లక్షల మందికే గాక 32.20 లక్షలమందికి ప్రాథమిక పాఠశాలలలో ప్రవేశం లభించగలదనీ తృతీయ పంచవర్షీయ ప్రారంభములో ఆ వయోవర్గానికి చెందిన విద్యార్థుల సంఖ్య 849.87 కాగా, 1964-65 నాటికి 481.58 లక్షలకూ, తృతీయ పంచవర్షీయ కాలానికి 512.07 లక్షలకు పెరుగవచ్చుననిఅంచనా వేశారు. అంటే ఈ వయోవర్గానికి చెందిన వారిలో పాఠశాలలకు వెళ్ళే విద్యార్థుల సంఖ్య తృతీయ పంచవర్షీయ కాలానికి నూటికి 77.8 భాగాలదు. అసలులక్ష్యం నూటికి 78.4 వంతులు.

మాధ్యమిక పాఠశాలల విషయంలో 11-14సంవత్సరాల మధ్యవయస్సుగల వారిలో మరో 85 లక్షల మందిని చేర్చుకోడానికి అవకాశాలు కల్పించాలన్నది ప్రధాన లక్ష్యం. తృతీయ పంచవర్షీయ కాలానికి అదనముగా 40.92 లక్షల మంది విద్యార్థులు పాఠశాలలలో చేరడానికి అవకాశాలేర్పడగలవని ప్రస్తుతం అంచనా.

ఈ వయోవర్గానికి చెందిన వారు తృతీయ ప్రణాళిక ప్రారంభములో 67.04 లక్షలమందికిఉండగా 1964-65 నాటికి 99.70 లక్షలకూ తృతీయ పంచవర్షీయ కాలానికి 107.96 లక్షలకు పెరుగగలదనిఅంచనా. తృతీయ ప్రణాళికాంతానికి ఈవయోవర్గానికి చెందిన వారిలో విద్యార్థుల శాతం 81.6. ద్వితీయ ప్రణాళికాంతానికి ఈశాతం 22.5.

సెకండరీ విద్య

సెకండరీ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగింది. తొమ్మిదవ-పదకొండవ తరగతులలోనివిద్యార్థుల సంఖ్య తృతీయ ప్రణాళిక ప్రారంభంలో 29.6 లక్షలు కాగా 1964-65 నాటికి 47 లక్షలకూ ప్రణాళికాంతానికి 52.4 లక్షలకు పెరుగగలదని అంచనా.

అధ్యాపకులకు కరస్పాండెన్స్ కోర్సులు

ప్రాథమిక పాఠశాలలలో 4 లక్షల మంది, సెకండరీ పాఠశాలలలో లక్ష మంది శిక్షణ పొందని అధ్యాపకులు ఉన్నారనీ ప్రాథమిక పాఠశాలలో పాఠ్యాంశాలకు శిక్షణ యివ్వడానికి కరస్పాండెన్స్ కోర్సులు ప్రవేశపెట్టడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నదనీ, నమూనా ప్రాతిపదికపై ఈ కోర్సులను ప్రారంభించడానికి మూడు నాలుగురాష్ట్రాలకు నిధులను కేటాయించగలరని, రాష్ట్ర విద్యా సంస్థలు వాటికి సాంకేతిక సహాయాన్ని సమకూర్చగలవనీ నివేదికలో తెలియచేయబడింది.

సెకండరీ పాఠశాలలలోని శిక్షణ పొందని అధ్యాపకులకు కరెస్పాండెన్స్ కోర్సులు ఎంచుకున్న కొన్ని విశ్వవిద్యాలయాలలో ప్రారంభిస్తారు. ఈ కోర్సులు 1965 జులై నుంచి ప్రారంభము కాగలవనీ, సర్వీసులోఉన్న అధ్యాపకులకోసమేననీ దేశములోని నాలుగు ప్రాంతాలలో ప్రాంతానికొక విశ్వవిద్యాలయాన్ని ఎంచుకోడం జరుగుతుందనీ ఈ నివేదికలో తెలియజేశారు.

సెకండరీ విద్యాప్రమాణాలను పెంపొందించడానికి పాఠశాలల లోని శాస్త్రవిభాగపు ప్రయోగశాలలను గ్రంథాలయాలనూ మెరుగుపరచడానికి కేంద్రప్రభుత్వం తక్షణ ఫలితాలనిచ్చే కార్యక్రమాలను నిర్వహించనున్నారనీ, శాస్త్రవిషయాలబోధించే అధ్యాపకులకు కూడ ఆ కార్యక్రమం ద్వారాశిక్షణఇస్తారనీ, ఆఖర్చుయావత్తుదని నివేదిక పేర్కొన్నారు.

బహుళార్థసాధక పాఠశాలల విస్తరణ, ఉన్నత పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా పెంపొందించటం, అధ్యాపకుల స్థితిగతులను మెరుగు పరచడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కొన్ని కార్యక్రమాలను అమలుపరచనున్నది.

కేంద్ర పాఠశాలలు

1963-64వ సంవత్సరంలో ప్రారంభించబడిన కేంద్ర పాఠశాలల పథకం క్రింద ఇంతవరకూ 54 పాఠశాలలు వెలకొల్పబడినాయి. ఒకే పాఠ్యక్రమం గల ఈ పాఠశాలలలో బోధనా భాష హిందీ లేదా ఇంగ్లీషు. తరచుగాబదిలీ అయ్యే కేంద్ర ప్రభుత్వోద్యోగులబాలలకు ఈ పాఠశాలలలో విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఈపాఠశాలల్లో దాదాపు 25200మంది బాలలువిద్యాభ్యాసం చేస్తున్నారు. కొత్తగా మరో 80 లేదా 85 పాఠశాలలను 1965-66 లో వెలకొల్పాలని తలపెట్టబడింది. ఈ పాఠశాలల నిర్వహణకయ్యే ఖర్చును గ్రాంటుల రూపంలో కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది.

ఉన్నత విద్యారంగం

ఉన్నత విద్యా రంగములో కూడా గణనీయమైన ప్రగతి సాధించబడిందని ఈ నివేదిక వెల్లడించింది. దేశములో 1960-61లో 46 విశ్వవిద్యాలయాలు వాటిలో సమాన ప్రతిపత్తిగల మూడు విద్యా సంస్థలూ ఉండగా 1964-65 లో వాటి సంఖ్య 62 కీ, 9 కీ పెరిగినది. అదేకాలంలో కళాశాలల సంఖ్య 1587 నుంచి 2297 కీ విద్యార్థుల సంఖ్య 10.48 లక్షల నుంచి 15 లక్షలకూ పెరిగింది.

విశ్వవిద్యాలయ ఆర్థికసహాయసంస్థ దేశంలో వివిధ విశ్వ విద్యాలయాలకు మొత్తం రు. 30.29 కోట్ల గ్రాంటు లిచ్చింది.

సాంకేతిక విద్యా సౌకర్యాలు

సాంకేతిక విద్యా సంస్థలలో డిప్లొమా తరగతులలో 20 వేల మంది కీ, డిప్లొమా తరగతులలో 40 వేలమందికీ ప్రవేశం కల్పించాలన్న తృతీయప్రణాళికాలక్ష్యం 1963-64లోనే దాదాపు సాధించబడింది. ఈ లక్ష్యాలను తరువాత పెంచారు. 1964-65 లో డిప్లొమా తరగతులలో ప్రవేశాలసంఖ్య 22210 కీ, డిప్లొమా తరగతులలో ప్రవేశాల సంఖ్య 41,450 కీ పెరిగింది. సమీపకాలంలో సాంకేతిక విద్యా సంస్థలలో 9460 మంది విద్యార్థులు పట్టాలనూ, దాదాపు 15 వేలమంది డిప్లొమాలనూ పొందారు.

ఇక ఉన్నత సాంకేతిక విద్యా రంగములో, 1964 లో 1764 మందిఅభ్యర్థులకు ఖరగ్‌పూర్, బొంబాయి, మదరాసు, కాన్పూర్, ఢిల్లీలలోని ఉన్నత ఇంజనీరింగ్, సాంకేతిక విజ్ఞాన సంస్థలలో తొలిడిగ్రీ తరగతులలో ప్రవేశం కల్పించారు.

హిందీ సంస్కృతభాషా అభివృద్ధి

హిందీ, సంస్కృతభాషలఅభివృద్ధికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అనేక పథకాలను రూపొందించి అమలుజరుపుతోంది, హిందీభాషాప్రచార స్వచ్ఛంద సంస్థలకు 1963-64 లో రు. 471వేల గ్రాంటులు మంజూరు చేయబడగా 1964-65 లో రు. 11 లక్షల 40 వేల మొత్తం మంజూరు చేయబడింది.

సంస్కృత భాషాభివృద్ధి కార్యక్రమము క్రింద స్వచ్ఛందసంస్కృతభాషా ప్రచార సంస్థలకూ, గురుకులాలకు దారిద్ర్య దశలోఉన్న సంస్కృత పండితులకూ ఆర్థిక సహాయం చేయబడుతోంది. కేంద్ర సంస్కృత విద్యాపీఠం నిర్వహింపబడుతోంది. ఉన్నతసంస్కృత గ్రంథాలు పునర్ముద్రించబడుతున్నవి. సంస్కృత పాఠశాలలలో విద్యాభ్యాసము చేసేవారికి విద్యార్థి వేతనాలివ్వబడుతున్నాయి.

అధికోత్పత్తి-వరిపంట

మనదేశంయొక్క సౌభాగ్యం వ్యవసాయము పశుసంపదయే. ఒకకాలంలో సస్యశ్యామలమైన భారతభూమిలోపాడిపంటసమృద్ధిగా నుండిందని ప్రతితి. నేడాకొరత దేశానికేర్పడినది అనునది ముఖ్యప్రశ్న. ఉత్పత్తి రంగంలో గ్రామము భూమి పిరులైతు శ్రామికుడు ప్రధానం దీనితో పాటు వ్యవసాయ విజ్ఞానము పశుపోషణ విజ్ఞానము అనుభవముతో కూడి యుండవలెను. అధికముగా పండించుట అనునది ఒకప్రశ్న ఈఅధికోత్పత్తికి సాధనములు అనేకములు కలవు ఈనాడు పెరుగుచున్న మన నీటి పారుదలక్రింద ఒడ్లు పెరుకు తదితర పంటలు సమృద్ధిగా పండించి ఆహార ఉత్పత్తికి మన రైతు తోడ్పడగలరు. భూమిని యెరిగి పైరులు కాలమును యెరిగి నేదం పైరు అవసరమును యెరిగి యెరువు వాడవలయును. వడ్లను పండించుటలో పెందలకడ భూమిని దున్నుట నారుమడి పెట్టుట తొలి వానలకే నారుమడి పెట్టుట ప్రధాన మైనది. వ్యవసాయ పరిశోధనారంగములలో కనుక్కొన్న నవీన విత్తనములనువాడి అధికోత్పత్తిని చేయవచ్చును. వరిపైరుకు నాటు పొలములో పచ్చి యెరువులు వాడవలయును. యెరువులను పెంచి భూమిని దున్నుట చాలా మంచిది. అట్లు కానియెడల జిల్లేడుఆకు నీటిలో తొక్కి మురగబెట్టి వాడవలయును. మనము పచ్చి ఆకునేగాక ఎకర 18 ఒక బస్తా సూపర్ ఫాస్ ఫేటునే వాడవలయును. వరినాటిన తదుపరి ఒకనెల అనంతరం 2 నెలలలోగా ఎకరానికి 20పౌండ్లు నైట్రోజన్ గల రసాయన యెరువును వాడుటమంచిది. (యెమోనియం సల్ ఫేటుగాని యూరియా గాని)మంచిది. సుమారు 2, 3 నెలల లోపు 10పౌండ్లు నైట్రోజన్ గల యూరియా అమోనియం సల్ ఫేట్ వాడినచో మంచి పంట పండును. 40పౌండ్లు నైట్రోజన్ గల రసాయన యెరువును 1కి వాడిన చాలును. అంతకుమించి వాడకూడదు. సాధ్యమైనంత వరకు గొడ్లపెంట, గొర్రెల పెండ అమిదవుపిండినివాడి భూసారమును వృద్ధిచేయవలయును అట్లు భూసారమును వృద్ధిచేసిన పంటలు బాగుగ పండును.

జపాను పద్ధతిమీద నాటు పెట్టి మధ్యమధ్య దున్ని అధిక యెరువులు వాడిన యెడల పంటలు యెక్కువగా పండును. గాని భూముల పరిస్థితిని గమనించి వాడవలయును. వరిపంట చెరువులక్రింది బావులక్రింద పండుచున్నది. గాపున పైరునుచూసి నీరు పెట్టవలయును. ఒకపైరులో సాగువాదాలువా రెండేసి పైర్లు వేయుట భూమిని పట్టియుండును. భూమిని బలముజేయు శక్తి రైతుకు ఉండవలయును.

పరిపైరు సమృద్ధిగా పండినయెడల మనిషికి గొడ్డుకు పరవాలేదు భూసారము చెడదు. ఇల్లు ధనధాన్యములతో నిండును. యెకరమునకు 20 మొదలు 25 బస్తాలు తేలికగా పండించుకోవచ్చును. ఎకరమునకు 30 బస్తాలు పండినచోట్లు గలవు గాని అది అన్ని పొలములకు సాధ్యపడదు. భూమిని యెరిగి కాలము నెరిగి ఆర్థిక బలమెరిగి ఈ వరిపైరు పండించవచ్చును. 2వపైరుగా వరిగానీ, మినుము పెసరుగానీ, జనుము గాని పండించవచ్చును. ఈవిధముగా మన భూమిని బలపరిచి అధిక పైరును పండించి జలాశయములను వృద్ధిపరచి కాటములను పారదోలుటకు సమయములో రైతుకు ప్రభుత్వము ఋణము నివ్వవలయును. మన దేశంలో కృష్ణాగోదావరి కావేరి మంజీరా తుంగభద్రదనదులక్రింద పారుచున్న కాలువల ద్వారా కొన్ని లక్షల ఎకరములు సాగుఅగుచున్నవి. నీరు సమృద్ధిగా నున్నది గానీ నాగార్జునసాగర్ సంపూర్తి కాగానే మన కాటకము పోతుందని మనకు సమృద్ధిగా అన్నం దొరుకుతుందని ప్రజలు అనిస్తున్నారు.

శ్రీ వాడపల్ల మురహరిరావు

.....

భూమిశిస్తును ధాన్య రూపంలో వసూలుచేసే ప్రతిపాదన

ఆచరణ సాధ్యంకాదని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 28

భూమిశిస్తును వస్తురూపములో వసూలుచేసే ప్రతిపాదనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మట, అది అమలుపరచటమసాధ్యమని తోసివుచ్చినదని శిస్తు బదులుగా సేకరించిన ధాన్యములు వగైరా నిలువచేయటము కష్టముతో కూడుకొన్న పని అని, ఈవిధముగా వసూలు బాగల ధాన్యము రెండు లక్షలటన్నులే ఉండగలదని, రాష్ట్ర ప్రభుత్వము పదిలక్షలటన్నుల ధాన్యము సేకరించేటందుకయి నిర్ణయించినది కావున ఈసేకరణ నిబ్బందిని కూడ తొలగించే విలుండదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో తెలియపరచారు.

అంతకు క్రితము పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు వివిధ రకాల ధాన్యాలకు ప్రభుత్వము ధరలు నిర్ణయించియున్నది. కావున శిస్తును ధాన్యము రూపములో వసూలు చేయడము సాధ్యమని, ధరలుపడిపోకుండా ఉండుటకై ఈవిధానము దోహదకారి కాగలదని సూచించారు.

ప్రభుత్వము ధాన్యము సేకరిస్తున్నందుకు చెల్లించేడబ్బుతోగాని, లేదా ఆహార వ్యాపార సంస్థకు నేరుగా ధాన్యమమ్ముటచే వచ్చే డబ్బుతోగాని భూమిశిస్తు చెల్లించవచ్చునని ముఖ్యమంత్రి వివరించారు.

కరీంనగరం కాలేజీ భవనమునకు శంకుస్థాపన

ముఖ్యమంత్రి ప్రసంగం

(గోలకొండపత్రిక విలేఖరి)

కరీంనగరం, మార్చి 28

కరీంనగరంలో యస్. ఆర్. ఆర్. కళాశాలకు నూతనముగ నిర్మించబడు భవనములకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ నెల 24 న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భమున జరిగిన సభకు న్యాయశాఖామాత్యులు గౌ. పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ శ్రీ బల్లయ్య స్వాగత వాక్యాలు చెబుతూ తెలంగాణలో కళాశాలలు మరియు వాటి భవనములపై జరుగుచున్న కృషిని వివరించారు గౌ. పి. వి. నరసింహారావు మాట్లాడుతూ 1956 వ సంవత్సరములో తెలంగాణాలో శ్రీ బి. రాంకిషన్‌రావు హయాములో కొన్ని కాలేజీలు గోదాం బిల్డింగులలో ప్రారంభించియుండిరనియు, ప్రస్తుతము గోదాములు ధాన్యముపోయుటకు అవసరమైయున్నవి కావున కళాశాలలన్నింటికి భవనములు నిర్మించుట అవసరమనియు, ప్రజలు స్థాపించిన కళాశాలలు కొన్నాళ్ళకు ప్రభుత్వము స్వాధీనపరుచుకొని నిరహించుచున్నదనియు 15, 16 లక్షల జనాభాగల కరీంనగరంజిల్లాలో 5, 6 కళాశాలలు వుండవలసిన అవసరంకలదనియు మహబూబ్‌నగరంజిల్లాలోకూడ గద్వాల, పాలెం, జడ్‌చర్ల మూడుకాలేజీలు నిర్వహింపబడుచున్నవనియు కరీంనగరము జిల్లాలో శిరిశిల్ల, హుజూరాబాద్, జగిత్యాల్ కాలూకాలవారు కళాశాలలు స్థాపించు ప్రయత్నములో ప్రజలు వున్నారని అన్నారు.

శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి మాట్లాడుతు ప్రయివేటుగ కాలేజీలు ఎన్నో నాళ్లు నిర్వహింపబడజాలవనియు, కొత్తగ కాలేజిని స్థాపించుటకుప్రజలు 3 లక్షలరూపాయలు కంట్రిబ్యూషన్ జమకట్టించవలసి యుండునని యు, నాగార్జున కాలేజి, గద్వాల పాలెం కాలేజీలునిర్వహింపబడుచున్నవనియు కరీంనగరంలో పాలిటెక్నిక్ 4వ పంచవర్ష ప్రణాళికలో తప్పకవస్తుందనియు, అగ్రికల్చర్ కాలేజి కావాలని కోరటం కూడ సబబేననియు, ఇంతపెద్దజిల్లాలో కనీసం 5,6 కాలేజీలు వుండటమైనా ఎంతయినా అవసరమనియు, కాలేజీల కంటెఇండస్ట్రియల్ విషయము అలోచించుట అవసరమనియు, కరీంనగరం అనుకున్నంత సాంస్కృతికముగ ఆర్థికముకావెనకబడిన జిల్లా కాదనియు, త్వరలోనే పోచంపాడు ప్రాజెక్టు రానున్నదనియు, లోయర్ మానేరు ప్రాజెక్టు కూడ రాగలదనియు ఆశింపబడుచున్నదనియు పరిశ్రమలు స్థాపించుట అవసరమనియు చక్కెరఫ్యాక్టరీని నెలకొల్పినకాగుండుననియు. అందుకు కృషిచేస్తే మాటికి 80 వంతులు ప్రభుత్వమేభరించేలవకాశంకలదనియు కరీంనగర్ కోర్టు బిల్డింగ్ నిర్మాణం త్వరగా సాగిపోవుచుండుట కాలేజీ భవనముకు పూనుకొనుట సంతోషదాయకమైన విషయమనియు మన రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి చాలా మెరుగుగానే యున్నదనియు, సంస్థలు అధికముగా పుండటంకంటే క్వాలిటికి ప్రాధాన్యమివ్వవలెననియు, పేరెంట్స్, టీచర్స్ మధ్య కోఆర్డినేషన్ ఉండుట అవసరమనియు, క్యారెక్టర్, డిసిప్లిన్ ఉండుటఅవసరమని గుర్తించాలనియు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విద్యకై తగు శ్రద్ధ గైకొని పర్యవేక్షణ చేస్తుండాలనియు, కాలేజీలలో సైన్స్ సామగ్రి పుష్కలముగా వుండాలనియు, విద్యార్థులు శ్రమచేసి ప్రతిఫలం ఆశించుట ఉచితమనియు భారత దేశముతో పోల్చిచూస్తే మన రాష్ట్రము అభివృద్ధిలో విద్యలో ఏవరేటికి తక్కువ ఉందని, తెలంగాణాలో 15, 16 పర్సెంటేజీ కలిగియున్నదని, దానిని పూడ్చవలెనని అన్నారు. అభివృద్ధి, వయోజన విద్యకై సమితులు చేస్తున్న కృషిపై అసంతృప్తిని ప్రకటించారు. ఉపాధ్యాయుల కొరతవల్ల అస్సిస్టెంటు ఉపాధ్యాయులను నియమించవలసి వస్తుందని అన్నారు. 3 వ ప్రణాళికలో ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్, పాలిటెక్నికుల సంఖ్య అధికము కావాలన్నారు. క్వాలిటీ డెవలప్ కావాలన్నారు. కరీంనగరం కాలేజీవిద్యార్థులు 60 పర్సెంటేజీ పరీక్షలలో ఉత్తీర్ణులగుచున్నందుకు తమ హర్షమును ప్రకటించారు. నాగార్జున సాగర్‌లో ఖాళీ భవనాలున్నందున ఇంజనీరింగ్ కళాశాల పెట్టామనిఅన్నారు. పాలిటెక్నిక్ కొరకు 8 లక్షల రికరింగ్, 60 లక్షల నాన్ రికరింగ్ ఖర్చులు ఉండునని అన్నారు. అగ్రికల్చర్ కాలేజి అంటూ 4వ ప్రణాళికలో వస్తే తప్పక కరీంనగరంకే కేటాయించబడునని హామీ నిచ్చారు. పరిశ్రమలు స్థాపించుట కొరకు కరీంనగరం ప్రజల దృష్టిని త్రిప్పుటకు వారు ప్రయత్నించవలసిన అవశ్యకతను శ్రీ గురుమూర్తి వక్కాణించారు. సంస్కృతికి, విజ్ఞానానికి అవి కేంద్రాలని ఆయన అన్నారు,

శ్రీ రామారావు డోకే తదుపరి సభకు అధ్యక్షత వహించారు.

.....

విస్తృత ప్రాతిపదికపై వ్యవసాయ అభివృద్ధి

కేంద్ర ఆహారమంత్రి అభినందన సందేశం

న్యూఢిల్లీ, మార్చి 28

రేపటి నుండి ప్రారంభం కానున్న భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వజ్రోత్సవాల సందర్భముగా కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈక్రింది సందేశం పంపారు.

"భారతదేశంలో వ్యవసాయ అభివృద్ధికి తీవ్రకృషి జరుగుతున్న ప్రస్తుత సమయంలో భారతీయ వ్యవసాయ పరిశోధనసంస్థ వజ్రోత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. పరిశోధన రంగంలో ఒక శకం పూర్తి అయ్యింది. వ్యవసాయ పరిశోధనలో ఈ సంస్థ నిర్విరామకృషి మూలముగా ఒక ప్రధానమైన దశ పూర్తిఅయింది. విస్తృతప్రాతిపదికపై వ్యవసాయ అభివృద్ధి జరుగనున్న ప్రస్తుత తరుణంలో ఇందుకు అవసరమైన శాస్త్రీయ పరిజ్ఞానం ఈ సంస్థ అందచేస్తున్నది.

గత 60 సంవత్సరాలుగా ఈ సంస్థ వ్యవసాయ పరిశోధన, శిక్షణ కార్యక్రమాలు అమలుజరిపి భారతదేశంలో 6 కోట్ల హెక్టేరాలలో వ్యవసాయదారులకు అవసరమైన ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానం అందచేస్తున్నది వ్యవసాయశాఖ ఉద్యోగుల విస్తరణ శాఖ కార్యకర్తలు ఈ పరిశోధనా ఫలితాలను గురించి వ్యవసాయదారులకు తెలియచేసి దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం కల్పించవలసిఉన్నది.

.....

డిటెన్యూల నిరాహారదీక్ష

హైదరాబాదు, మార్చి 28

కమ్యూనిస్టు వామపక్షానికి చెందిన 45మంది డిటెన్యూలు మార్చి 22వ తేదీన ఒకరోజు నిరాహార సమ్మెను ఇక్కడి చంచల్‌గూడా సెంట్రల్ జైలులో చేసినట్లు తెలియుచున్నది.

గత డిసెంబరు నెలలో దేశరక్షణ నిబంధనలక్రింద రాష్ట్రం మొత్తముమీద 18మంది "పెకింగు భక్తులు" నిర్బంధించబడిన విషయము పాఠకులకు విదితమే.

అన్నారు, జగిత్యాలలో కాలేజీకి అనుమతి లభించిందనియు, ఇంకికుంట, నిరిపిల్ల వారుకూడా కాలేజీలకు ప్రయత్నిస్తున్నారనియుఅన్నవరం, తిరుపతి దేవస్థానములవలె, కాకినాడ అమ్మవారి ఉమెన్స్ కాలేజీ వలె నేమలవాడ రాజరాజేశ్వర దేవస్థానమునుండి విద్యాసంస్థలకు నిరంతరము ఆర్థిక సాయము లభిస్తుండాలన్నారు.

అరణ్యప్రాంతాలలో యుద్ధం చెయ్యడానికి సైనికులకు శిక్షణ

తేజపూరు, మార్చి 28

నేఫాలో వివిధ సైనిక విభాగాలకు చెందిన భారత సైనికులకు దట్టమైన అడవులలో నివసించడం అలవాటు అయ్యినది. అక్కడ వారికి జీవితం పూర్వం ఎప్పటికంటె ఎక్కువ సుకరం అయ్యింది. వారికిప్పుడు అడవులలో నివసించడమంటే భయంకరమైన విషయంగా అనిపించడం లేదు.

గెరిల్లా యుద్ధతంత్రంలో శిక్షణ పొందుతున్న ఈ సైనికులు అడవులలో దొరికే పండ్లు, కందమూలాలూ, వేటమూలముగా లభించే చిన్నచిన్న జంతువుల మాంసం మొదలయినవి తినడము అలవాటు కావడం చేత వారు వెంట యెక్కువ ఆహార పదార్థాలు మోసుకొని పోవలసిన అవసరం తప్పింది. ఈ బరువు తప్పడముచేత ఆయుధాలు, యితర సామగ్రులు తీసుకొని వెళ్ళడం సుకరం అయ్యింది.

పూర్వం యుద్ధ నిర్వహణకు అడవులు పెద్ద ఆటంకముగా కన్పించేవి. కాని ఇప్పుడు సైనికులకు అడవులలో నివసించడం, అక్కడ నుంచి శత్రువులను ఎదుర్కొనే పద్ధతులు అలవాటు అయ్యింది. అత్యంత ఆధునికమైన ఆయుధాలు దగ్గర ఉండడం చేత మన సైనికులకు శత్రువులను పూర్వము ఎప్పటికంటె ఎక్కువ ధైర్యముగా ఎదుర్కొనగలమన్న ఆత్మవిశ్వాసము పెరిగింది.

సుల్తాన్ బజార్‌లో గ్రంథాలయం

మంత్రి గురుమూర్తిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 28

సుల్తాన్ బజార్‌లోని పిరోజ్‌గాంధి పార్కులో మున్సిపల్ గ్రంథాలయానికి కార్మిక రవాణాశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నన్ని సాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

నగరంలో విస్తృతప్రాతిపదికపై గ్రంథాలయాలు స్థాపించవలసిన అవశ్యకతను శ్రీ గురుమూర్తి వక్కాణించారు. సంస్కృతికి, విజ్ఞానానికి అవి కేంద్రాలని ఆయన అన్నారు,

శ్రీ రామారావు డోకే తదుపరి సభకు అధ్యక్షత వహించారు.

దేవాలయాలు విలువైన కానుకలు అధికారులకు ఇవ్వగూడదు

ప్రభుత్వంసర్క్యులరు పంపిందని మంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 28

మాజీ దేవాదాయ మంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి దేవాలయకానుకలు "శేషవస్త్రం", "పరిపట్టమ్" రూపంగా 30 చీరలు స్వీకరించారని, అవి రూ. 3 808 విలువ గలవిగా వున్నాయని, ఈ చీరలు ఆమె దేవాలయాలుసందర్శించినప్పుడు వివిధ దేవాలయాలవారు సమర్పించారని దేవాదాయమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నిన్న శాసనసభలో చెల్లడించారు.

శ్రీ సుబ్బారావుచౌదరి ప్రశ్నకు సమాధానమిస్తూ దేవాలయాలు ఇలాంటి కానుకలు విలువైనవి దేవాదాయమంత్రికి ఇవ్వగూడదని, ఇతర శాఖల మంత్రులు-ఇతర అధికారులకై గౌరవసూచకంగా సాధారణ కానుకలు ఇవ్వవలసిందనే సర్క్యులర్ ప్రభుత్వం పంపించిందని మంత్రి తెలిపారు.

.....

కాపీరైట్ వ్యవహారాల మండలి

భారత ప్రభుత్వంచే పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 28

1957వ సంవత్సరపు కాపీరైట్ వ్యవహారాల చట్టం (1957లో 14వ చట్టం) క్రింద భారత ప్రభుత్వం కాపీరైట్ వ్యవహారాల మండలిని తిరిగి ఏర్పాటుచేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయశాస్త్ర వ్యవహారాల సంఘం అధ్యక్షులు శ్రీ డి. సత్యనారాయణరావు, భారత ప్రభుత్వ న్యాయశాస్త్ర వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ బి. యన్. రోకుర్, కేంద్రవిద్యా మంత్రిత్వ శాఖ (శాస్త్ర విద్యా వ్యవహారాలశాఖ) కార్యదర్శి శ్రీ ఎ. కె. ఘోష్‌లతో ఈ మండలిని ఏర్పాటు చెయ్యడం జరిగింది.

శ్రీ పి. సత్యనారాయణరావు ఈ మండలి అధ్యక్షులు.

.....

వరదలనుండి భద్రాచలానికి రక్షణ

హైదరాబాదు, మార్చి 28

యాత్రాస్థలమగు భద్రాచలాన్ని వరదలనుండి కాపాడుటకయి రూ. 26.15లక్షలు, రూ. 18 075లక్షలు, రూ 21.44లక్షలు ఖర్చు కాగల మూడు వేర్వేరు పథకాలు పరిశీలనలో కలవని, ఫీఫ్ ఇంజనీయరు నిర్ణయంపైన ఏపథకము చేపట్టబడేదీ తెలియ గలదని పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

నాయీబ్రాహ్మణసభ

హైదరాబాద్, మార్చి 28

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సభ ఈనెల 30 వ తేదీ మంగళవారం 8 గంటలకు ఫిల్‌ఖానా వైశ్య భవనములో సమావేశమైనప్పుడు "హాస్టల్ ఫండు" విషయమై చర్చలు జరుపును.

ఛైర్‌మన్ శ్రీ ఎం. లక్ష్మయ్య, వైస్ ఛైర్‌మన్ శ్రీ లక్ష్మణ్ రావు. జెనరల్ సెక్రటరీ శ్రీ రామయ్య మొదలగువారు హాస్టల్ ఫండ్ విషయమై విపులముగా తెలియ పరచగలరు.

.....

రాజభవన్ వార్తలు

హైదరాబాదు, మార్చి 28

ఉదయం మైసూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, డాక్టరు కె. యల్. శ్రీమాలి విమానములో బయలుదేరి బెంగుళూరు వెళ్ళారు. డాక్టర్ (శ్రీమతి) జార్జి, శ్రీ చెరియన్ జార్జి, గవర్నరు, శ్రీమతి పొన్నమ్మధాను వీళ్ళెలను కలిశారు.

హైదరాబాదు, పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లీహాలులో సాయంత్రము జపాన్ పుష్ప ప్రదర్శనకు గవర్నరు ప్రారంభోత్సవము చేశారు. పొన్నమ్మధానువిళ్ళె యీ ఉత్సవానికి హాజరు అయ్యారు.

.....

టోకుధరల సూచి

న్యూఢిల్లీ, మార్చి 28

భారతదేశంలో ఆధికార టోకు ధరల సూచి 1965మార్చి 6వ తేదీతో అంతమైన వారంలో (1953మార్చితో అంతమైన సంవత్సరంలో నూరు ప్రాతిపదికగాతీసుకొంటే)153.0కు తగ్గింది. అంతకుముందు వారంలో ఈసూచి 154.8. ఈ సూచి అంతకుముందు నెలలో 6వ తేదీతో అంతమైన వారములో ఉన్నదాన్ని కంటె 1.9శాతం తక్కువ. అయితే అంతకుముందు సంవత్సరంలో కంటె ఇది 10.2 శాతము ఎక్కువ.

లేఖావళి

కదులుచున్న కాంగ్రెసు పునాదులు

ఆర్యా!

కాంగ్రెసు సంస్థయందు ప్రజలకు ఉన్న గాఢ విశ్వాసమును ఆదరాభిమానములను ఈ పద్దెనిమిది సంవత్సరాల పరిపాలనలో కాంగ్రెసుసంస్థ చాలా వరకు పోగొట్టుకున్నది.

ప్రజాసేవకు త్యాగమునకు బైతికవిలువల సాధనకు ఒకప్పుడు పేరెన్నికగన్న కాంగ్రెసుసంస్థ ఈనాడు కేవలం పదవులకొరకు ప్రాకులాడే వారికి నిలయమైపోయింది.

దేశ పరిపాలనాచుకాన్ని చేతబట్టిన కాంగ్రెసు సామాన్య ప్రజానీకానికి దూరమైపోతూ ఉంది. కాంగ్రెసుకు అధికారం హస్తగతం కావడంతో అధికార పదవులకొరకు భజనచేసుకుంటూ స్తోత్రపాఠాలు వల్లించుకుంటూ వాంతపాటలు పాడుతూ కొంతమంది తయారయినారు. స్వాతంత్ర్యోద్యమకాలం

కల్వ సూర్యనారాయణ

కమీషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్

ఫోన్. నెం. 41412

27-3-1965

	రు. న.పై	రు. న.పై
తెల్లజొన్నలు	66--00	69--00
పచ్చజొన్నలు		57--00
పసుపు	110--00	116--00
పెసలు	75--00	80--00
మినుములు	60--00	62--00
శనగలు	95--00	98--25
ఉలవలు		50-0-00
వెల్లము	88--00	58--00
మిర్చి	150--00	200--0
అముదాలు	74--00	75--8
చింతపండు	115--00	135--00
ఉల్లిగడ్డ	12--00	16--00
బన్సీగోధుమలు	98--00	105--00
ఎర్రగోధుమలు	85--00	88--00
మక్కగోధుమలు	81--00	88--00
నువ్వులు	140--00	175--00
కుసుమలు	68--00	64--00
ఆవాలుదొడ్డువి		132--00
పత్తిగింజలు	41--00	42--00
ఇలాతిపల్లు పెం	128-00	180-00
పెద్ద కందిపప్పు	104--00	108-00
చిన్నకందిపప్పు	95--00	97--00
మినుపపప్పు	84--00	88--00
పెసరపప్పు		109--00
సెనగపప్పు	122--00	12?--00
పరిసెనగపప్పు	88--00	89--00
ధనియాలు	155--00	160-00
మెంతులు		66--00
ఎల్లిగడ్డ	50--00	60--00
పల్లినూనె		22--12
నన్నఆవాలు	165--00	
చక్కెర జొన్నలు	57--00	59--00
ఎర్ర జొన్నర్లు		89--00



హైదరాబాద్-ఎ

మంగళవారం మార్చి 30

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు), 7-30 ఎమ్. బాలమురళీకృష్ణ 7-45 రాగమంజరి, 8-00 ఆం-వా, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

మక్కజొన్నలు	46-00	47--00
ఇలాతిపల్లు చి.	70- 0)	100--00
తవుడు	24--75	
వోమ	70--00	80--00
ఉలవలు	47--00	51--00
తెల్లదులు	57--00	
పెద్ద కందులు	77--00	80--00
చిన్న కందులు	68--00	72--00
పల్లికాయ	85--00	90--00
దేశిమిర్చి	155--00	185--00
అనుములు	68--00	
అనుములు తెల్లవి	62-00	68-00
కల్లిపిండి	85--50	
ఆముదము పిండి		20--50
నూనె		22-50
వేరుశనగ పిండి		85-00

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 పాకాల సావిత్రి దేవి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 జానపద గేయాలు సమర్పణ:వి.సీతాదేవి, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-30 పాకాలసావిత్రి దేవి, 8-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 విజయవింశి రూపకం రచన: వి.వెంటరామయ్య, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 పనితావాణి(విజయవాడ నుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగంధసంగీత్, 2-10 ఉ-వా, 2-20 ఇమారత్ ఖుస్రో ఖాన్:సితార్,2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 ప్రస్తుతాంశం. 6-20 హైదరాబాదు ఎ వలె. 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 7-45 రేడియోవార్తావాహిని 8-00 మీరు కోరిన పాటలు, 8-30సుగంధసంగీత్:ఇరానిరాగం,8-45 ఈమాసపు పాట: 8-50 పార్లమెంటులో నేడు 8-55 ప్రస్తుతాంశము, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 శంఖధ్వని సంచికా కార్యక్రమము. (విజయవాడ నుండి రిలే). 10-30 ఆం-వా, 10-35 ప్రసారసమాప్తి,

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాదు ఎవలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 పాకాల సావిత్రి దేవి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 జానపద గేయాలు సమర్పణ:వి.సీతాదేవి, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-30 పాకాలసావిత్రి దేవి, 8-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 విజయవింశి రూపకం రచన: వి.వెంటరామయ్య, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము, 7-30 బిస్మిల్లాఖాన్ షహనాయ్, 8-00 ఆం-వా, 8-15 ప్రాంజలి, 8-30 ఎల్. చూడామణి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి రిలే), 1-00 వనితావాణి, 1-30 గానసుధ. 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం (హైదరాబాదు నుండి రిలే), 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 ఫిల్మ్‌సంగీతము; 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 8-00 ఎల్. చూడామణి, 8-30 ఉభయకుశలోపరి, 8-45 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశము,9-00 ఆం-వా, 9-15 అంగ్లములో, 9-35 విరామ సంగీతం, 9-30 శంఖధ్వని అత్యవసర పరిస్థితిపై సంచికా కార్యక్రమము, 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాలకై రూ 205 కోట్లు

సాంఘిక భద్రతాశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 28

ఇంతవరకూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకే పరిమితమై వున్న సాంఘిక భద్రతా పథకాలను జనాభాలో యితర వర్గాలకుకూడా విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయని కేంద్ర సాంఘిక భద్రతాశాఖ 1964-65 వ సంవత్సరపు నివేదికలో పేర్కొన్నది. దేశజనాభాలో వివిధ వర్గాలకు సాంఘికభద్రతను సమకూర్చే నిమిత్తం కొత్త పథకాలను అమలు జరిపే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని కూడా అనివేదిక వెల్లడించింది.

గత జూన్‌లో ఏర్పాటయిన యీ శాఖ తొలివార్షిక నివేదిక ఇది. కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీఅశోక్ సేన్ ఆధ్వర్యంక్రింద యీ శాఖ నిర్వహించబడుతోంది.

ఆరున్నర కోట్ల షెడ్యూల్డుకులాల వారికీ, మూడుకోట్ల షెడ్యూల్డుజాతుల వారికీ సాంఘిక భద్రతా పథకాలనూ అమలుజరపడమే గాకుండా, యితర వెనుకబడిన వర్గాల ప్రయోజనము నిమిత్తం కూడా యీ పథకాలనునిర్వహించడం జరుగుతోంది. ఈ వర్గాలు సంఘంలో వెనుకబడి వుండడానికి కారణం విద్యావిషయకంగానూ, ఆర్థికంగానూ వారు హీనస్థితిలో వుండడమే కాబట్టి యీ అవసరాలను తీర్చేందుకు త్రివిధకృషి జరుగుతోంది. వారి సంక్షేమం నిమిత్తం, మంచినీటి సరఫరా పథకాలూ, వైద్యచికిత్సాసదుపాయాలూ గృహవసతి కల్పన, ఆటవి సహకార సంఘాల ఏర్పాటు-మొదలైన పథకాలను నిర్వహిస్తున్నారు.

భారత రాజ్యాంగంలో ప్రభుత్వ విధానం గురించి పేర్కొనబడిన ఆదేశసూత్రాలాధారమని అమలుజరిపి పేందుకుపటిష్టమైన యంత్రాంగాన్ని రూపొందించడం యీశాఖ కర్తవ్యమని యీనివేదికలో పేర్కొనబడింది.

బొగ్గుగని కార్మికుల ప్రావిడెంటు ఫండు, ఉద్యోగుల ప్రావిడెంటుఫండు, ఉద్యోగుల ప్రభుత్వ భీమాసంస్థ వీటికి సంబంధించిన పథకాలను అమలుజరపడములో ఎదుర్కొనవలసి వస్తున్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోబడ్డాయి.

వృద్ధాప్యపు పింఛను పథకాన్ని అమలుజరిపే బాధ్యతను యీశాఖ స్వీకరించిందని యీ నివేదిక తెలియచేసింది.

సంక్షేమ విస్తరణ పథకాల సమీక్షక సంఘం సిఫార్సుపై దేశంలోని 2500 బ్లాకులలో కుటుంబ సంక్షేమ, శిశు సంక్షేమ పథకాలను నిర్వహించాలని తలపెట్టబడింది. సమాజ వికాస కార్యక్రమశాఖ సహకారంతో యీపథకాలు నిర్వహించబడతాయి. 1965-66 లో 50 నమూనా ప్రాజెక్టులనూ, శిక్షణ కేంద్రాలనూ ఏర్పాటు చేయాలని తలపెట్టబడింది.

షెడ్యూల్డు కులాలకు షెడ్యూల్డు జాతులకు చెందినవిద్యార్థులకు మెట్రిక్ విద్యానంతరస్కాలర్‌షిప్పులిచ్చేందుకుగాను తృతీయ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోనూ దాదాపు రూ 9 కోట్లు వెచ్చించబడిందనీ, ప్రథమ ప్రణాళికా కాలంలో రెండు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుపెట్టారనీ యీ నివేదిక తెలియచేసింది. అడిమవాసుల సంక్షేమానికి అభివృద్ధి బ్లాకులనుఏర్పాటుచేసేకార్యక్రమాన్ని చతుర్థ ప్రణాళికా కాలంలో మరింత విస్తృత పరుస్తారు.

షెడ్యూల్డు కులాల గృహవసతి కల్పన పథకాలక్రింద మంజూరయ్యే సబ్సిడీ రేటును సమీక్షా కాలంలో పెంచారు. తృతీయ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలతోనూ యిందు నిమిత్తం దాదాపు రూ. 1.7 కోట్లు ఖర్చుపెట్టారు.

వెనుకబడిన తరగతుల సంక్షేమ పథకాల నిర్వహణకు తృతీయప్రణాళికలో రూ. 114 కోట్లు కేటాయించబడగా చతుర్థ ప్రణాళికలోఅందుకు రూ.205 కోట్లు కేటాయించబడాలని శాస్త్రీయ నిర్ణయం జరిగిందని యీ నివేదిక వెల్లడించింది.

దేశంలో వివిధ ప్రాంతాలతోఖాదీ, గ్రామ పరిశ్రమలూ, చేతివృత్తుల అభివృద్ధికి యీశాఖ తీసుకున్న వివిధ చర్యలు కూడా యీ నివేదికలో వివరించ బడ్డాయి.

బోనసు చెల్లింపునకు బిల్లు

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రవేశ పెట్టగలదని శ్రీసంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28

బోనసు బిల్లు ముసాయిదాను పరిశీలించడానికి నెలకొల్పిన ఉపసంఘాల నివేదిక, కంటాక్టు కార్మికుల విషయములో వర్తింపజేయ పెట్టదల్చిన శాసనం ప్రభుత్వ పరిశీలనలో వున్నాయనీ, పార్లమెంటు ప్రస్తుత సమావేశములో వాటిని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వము తలపెట్టినదనీ కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన వ్యవహారాల మంత్రి శ్రీ డి. సంజీవయ్య కార్మికుల స్థాయీ సంఘం 23 వ సమావేశములో మాట్లాడుతూ చెప్పారు. బోనసుకమిషన్ సిఫార్సుల అమలు విషయంలో ప్రభుత్వం నిదానముగా వున్నదని కార్మికులలోని కొన్ని వర్గాలలో అసంతృప్తి హెచ్చుగా వున్నదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించినదనీ, వివాదగ్రస్త అంశాలపై పరస్పరము ఆమోదకరమైన పద్ధతిని అనుసరించడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు.

కార్మికుల కంటాక్టు పద్ధతికి స్వస్తి చెప్పడానికి ఎందుకు చెనకాడుతున్నారో తెలియడంలేదనీ, తప్పనిసరి అయిన సందర్భాలలో, యజమానులు వారికి యితర కార్మికులతోపాటు సరైన రక్షణ యివ్వాలని ఆయన సూచించారు. భేదాభిప్రాయాలనుతొలగించుకుని, ఉభయులకు సమ్మతమైన పద్ధతులను అనుసరించడం అత్యవసరమని శ్రీసంజీవయ్య చెప్పారు. ఫ్యాక్టరీలలోని కంటాక్టు కార్మికులకువర్తించేటట్లు "కార్మికుడు" అన్న పదానికి నిర్వచనం చెప్పడానికి ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించదల్చారనీ, పని స్థలాలలో రక్షణను ఎక్కువచేయడానికిమరికొన్ని సవరణలు ప్రతిపాదించనున్నారనీ, సర్వీసునుంచి వైదొలగేవారికి సెలవు సౌకర్యాలూ, వెయ్యి మంది కార్మికులు అంతకంటె ఎక్కువ మంది గలఫ్యాక్టరీలలో భద్రతాఉద్యోగులను నియమించాలనీ, మూలవట్టానికికొన్ని సవరణలు తలపెట్టినట్లు కూడా ఆయన తెలియచేశారు.

అవినీతి నేరానికి శిక్ష

హైదరాబాదు, మార్చి 28

ట్రాన్స్‌పోర్ట్ ఉత్తర్వును రద్దుచేయుటకై శ్రీ లక్ష్మణరావు అను ఫీల్డు ఆఫీసరువద్దనుండి రూ. 500 కోరిన నేరానికి జీవితఖైదుమాసంష్ఠ అసిస్టెంటు డివిజనల్ మేనేజరు శ్రీ కె. యస్. రామయ్యకు ఒక సంవత్సరము కఠిన శిక్ష విధిస్తూ హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్‌మెంటు ప్రత్యేక జడ్జి తీర్పును ఇచ్చారు.

మార్చి ఏప్రిల్‌లందు కోతకు పచ్చే పంటలు

హైదరాబాదు, మార్చి 28

మార్చి నెలాఖరు, ఏప్రిల్ మాసారంభములలో కోతకురాగల పంటలను పండించే పథకాలను వ్యవసాయశాఖ రూపొందించిందని, ఈపథకము క్రింద రెండవ పంట వరి (దాళ్వా)ని జనవరి రెండవ వారములోనే పంటల రక్షణ చర్యలు తీసుకొని, ఎరువుల విరివిగా వాడి నారు పెంచవలసి యుంటుందని వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి నిన్న శాసనసభలో తెలిపారు.

శ్రీ మనూభాయిషా

న్యూఢిల్లీ, మార్చి 28

న్యూజీలాండ్, ఆస్ట్రేలియాల సందర్శించి కేంద్ర వాణిజ్యమంత్రి మనూభాయిషా నేటి ఉదయము ఢిల్లీకి వచ్చారు. వీరు భారత ప్రతినిధివర్గ నాయకునిగా యెకోఫ్ 21వ సమావేశంలో పాల్గొన్నారు. వీరు ఆస్ట్రేలియా ప్రధాని శాబర్టు మెంజీస్, ఉప ప్రధాని శ్రీ. మెక్‌వాన్, విదేశాంగ మంత్రి హాస్‌లక్‌లను కాన్‌బెరాలో కలిశారు.

గోవాలో విదేశీ గని సంస్థల జాతీయీకరణ

పాంజిమ్, మార్చి 28

గోవాలోనున్న విదేశీ గనులత్రవ్వకము సంస్థలను దేశంలోని ఇనుపఖనిజ త్రవ్వకము పరిశ్రమను జాతీయీకరణ చేసే పథకము ప్రథమదర్శగా వెంటనే ప్రభుత్వము తమ అధీనంలోనికి తీసుకోవాలని గతరాత్రి బిల్లోలిమ్‌లో జరిగిన గని కార్మికుల సమావేశంలో తీర్మానించబడింది. ప్రస్తుతము పశ్చిమజర్మనీ, జపాన్ వ్యాపారసంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడిన గోవా ఇనుపఖనిజ త్రవ్వకము పరిశ్రమను పటిష్ఠం చేసేందుకై అక్కడ ఉక్కు కర్మాగారము నెలకొల్పబడాలనికూడా తీర్మానించబడింది.

కుమారి ఎడిత్‌టోర్

హైదరాబాదు సందర్శన

హైదరాబాద్, మార్చి 28

బుడాపెస్టులోని తూర్పు ఆసియా కళాఖండాలకు సంబంధించిన మ్యూజియము శాలూకు భారతీయ విభాగ క్యూరేటరు హంగేరి, భారతదేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంక్రింద భారతదేశంలో పర్యటిస్తూ ఏప్రిల్ 4వ తేదీన ఉదయం 6-50 గంటలకు రైల్లో మద్రాసు నుంచి హైదరాబాదుకు వస్తారు. భారతీయ పెయింటింగు అభివృద్ధిపై పరిశోధన చేయడానికై ఆమె భారతదేశానికి వచ్చారు. వీరు 15 ఏప్రిల్ న గోదావరి వ్యాలీఎక్స్‌ప్రెస్‌లో బౌరంగాబాదుకు బయలుదేరి వెళ్ళుతారు.

రాకపోకలు

ఆర్థిక, పరిశ్రమల శాఖా మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి మార్చి 31వ తేదీన రాజమండ్రి బయలుదేరి వెళ్ళి తిరిగి ఏప్రిల్ 2వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 4న సాయంత్రము 4 గంటలకు హైదరాబాద్‌నుంచి కారులో బైలుదేరి గజ్వేలు వెళ్ళుతారు. అక్కడ పంచాయతీసమితి భవనాలకు పునాదిరాయి వేస్తారు. బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అదే రోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.



లోపల ఎంత ప్రెషర్ వుంటుందని అనుకొనవచ్చును? ఐహెచ్‌పి ప్రిస్ట్రెస్‌డ్ కాంక్రీట్ పైపులలో ఎంత హై టెన్‌సైల్ వుండవలసినది, ఎంత ఒత్తిడి వుంటుంది అని విషయములను నిర్ణయించుకొనుటకు ఇది ఒక ముఖ్యమైన ప్రశ్న. 60 పి.ఎస్.ఐ. నుండి ఎక్కువ-ప్రెషర్‌లకు ఆగుటకై ఐహెచ్‌పి ప్రిస్ట్రెస్‌డ్ కాంక్రీట్ పైపులు డిజైన్ చేయబడినవి. అవి దృఢమైన, మన్నికగల పైపులు—మంచినీరు, మురికినీటి సరఫరాకు, విమానాశ్రయములు మరియు పెద్ద రహదారుల క్రింద డ్రెయినేజికి, నీటానికి, ఎక్కువ ప్రెషర్ వుండు పరిస్థితులలో ఎక్కడైనా, నీరు లీకు కొనిపోవు పైపులుగా అనుకూలముగా నుండును. స్టీల్, కాస్ట్ ఐరన్ పైపులకన్న వీటి ఖరీదు చాలా తక్కువ మరియు ఇవి ఎంతోకాలము కూడా మన్నును.

ది ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ లిమిటెడ్

కన్‌స్ట్రక్షన్ హౌస్, బ్లడ్ట్ ఎస్టేట్, బొంబాయి-1. వాల్చంద్ గ్రూప్ సంస్థలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండరు నోటీస్

దిగువ కట్టడపుపనులు చేయుటకై రిజిష్టరైన కంటాక్టర్లు, ప్రసిద్ధవహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంఅగు మెదక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే స్వీకరించబడును. అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడును.

వ. నెం.	పనుల పేర్లు	కంటాక్ట్ పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ ప్రకారము సమయమున చెల్లించవలసిన సెక్యూరిటీధరావతు	పని పూర్తి చేయు కాలము	టెండరు పత్రముల ధర, అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది	టెండరుపత్రములకై దరఖాస్తు స్వీకరింపబడు ఆఖరుతేది
1.	నల్లగొండ జిల్లాలో రాయగిరి మోతుకూరురోడ్ చిన్న వంతెనలతోసహా నిర్మాణము మైలు 12/0 నుండి 22/4 వరకు.	L. S.	రు. 6025/-	రు. 6025/-	ఒక సంవత్సరము	టెండర్ ధర టెండర్లు అమ్ముకప్పుడు తెలుపబడును	20-4-65	14-4-65 నుండి 19-4-65	17-4-1965
2.	నిజామాబాద్ జిల్లాలో బోర్లందు రికి రోడ్‌పై మెటలింగుపని చేయడము మైలు 2/1 నుండి 7/2 వరకు.	,,	రు. 2140/-	రు. 2140/-	,,	,,	,,	,,	,,

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరుపత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయము నుండి అమ్ముకపు పన్నుతోసహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏరోజుననైన ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

(యం. శివరామరెడ్డి)

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. మెదకు సర్కిల్, హెడ్‌క్వార్టర్స్, హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండర్ నోటీస్ నెం. 16

పి. డబ్ల్యు. డి., హైవేస్, రైల్వే, మున్సిపాలిటీలలో రిజిష్టరయిన కంటాక్టర్లనుండి దిగువ నుదాహరించిన పనిలాభముల ప్రతిదానికి విడిగవర్గలో సీలు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎపిఎస్‌ఆర్‌టిసి ముషీరాబాద్ హైద్రాబాద్‌చే కోరబడుచున్నవి. టెండర్లు 15-4-65 సా॥ 3-00 గం. వరకు పైవారి కార్యాలయములో తీసుకొని అదేరోజు సా॥ 3-30కు తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కంటాక్టు స్థలధరావు	టెండర్ డాక్యుమెంటు ఖరీదు	నగదులో డిపాజిట్ చేయవలసిన మొత్తం	టెండర్ డాక్యుమెంటు అమ్మకపు తేది	పనిపూర్తి చేయవలసిన గడువు
1.	కరీంనగర్‌లో (రీ-మోడల్ పథకం క్రింద) బస్ డిపోకుప్యూయెల్ ఆయిల్ ఇన్సూల్క్లర్స్‌రూమ్, రెస్టువాల్, క్యాంటిన్ మరియు ప్రవారి గోడల నిర్మాణం.	రు. కె-2 5-10	రు. 1100/-	5-4-65	1965 ఆగస్టు
2.	కరీంనగర్‌లో (రీ-మోడలింగ్ పథకంక్రింద) బస్ డిపోకు పని యొక్క కొన్ని అంశములనిర్మాణం.	కె-2 5-10	1400/-	5-4-65	1965 సెప్టెం.

పని అప్పగించేలోపున పాలెన్సీ, అనుభవం, ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపురూ తమ పేర్లను రిజిష్టర్ చేయించుకొనుటనులిట్టి రిజిష్టర్ కాని కంటాక్టర్లుకూడా టెండర్ పంపవచ్చును. టెండర్ డాక్యుమెంట్లు ప్రతికి రు. 5-10 చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎపిఎస్‌ఆర్‌టిసి తెలంగాణ ముషీరాబాద్ హైద్రాబాద్ లేక సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎపిఎస్‌ఆర్‌టిసి ముషీరాబాద్ హైద్రాబాద్ నుండి పనిరోజులలో పొందవచ్చును.

పై వనులకొరకుగల డ్రాయింగులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎపిఎస్‌ఆర్‌టిసి తెలంగాణ ముషీరాబాద్ హైద్రాబాద్ సూపరింటెండింగ్ ఇంజనీరింగ్, ఎపిఎస్‌ఆర్‌టిసి ముషీరాబాద్ హైద్రాబాద్ కార్యాలయములలో పనివేళలలో తనిఖీకి లభించును. కోరబడిన పైకం లేకుండా పంపేటెండర్లు నిరాకరించబడును. కోరబడిన పైకం నగదు లేక బ్యాంకు డ్రాఫ్టుల రూపంలో చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్. ఎపిఎస్‌ఆర్‌టిసి ముషీరాబాద్ హైద్రాబాద్‌కు పంపవలెను. చెక్కులు అంగీకరించబడవు.

(సం) ఎస్. గోపాలన్

సూపరింటెండింగ్ ఇంజనీర్

ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్: "అలీవిల్లా"
6-3-655, సోమాజిగూడ
హైదరాబాద్-4 (ఆం. ప్ర)
తేది: 22-3-1965

ప్రకటన

దిగువ నుదాహరించిన తీర్మానమును అవసరమయ్యే మొదల మార్పుచేసి లేక యథాప్రకారం ఆమోదించుటకై పరిశీలనకు హైదరాబాద్ సోమాజిగూడలోని "అలీవిల్లా" కంపెనీరిజిష్టర్డు కార్యాలయములో 21-4-1965 బుధవారం సా॥ 4-00 గం. పై కంపెనీయొక్క అసాధారణ సర్వసభ్య సమావేశం జరుపబడునని ఇందుమూలమున తెల్పనైనది.

ఛెయిర్మన్ సంతకమునకు మరియు సమావేశములో వుంచబడిన డ్రాఫ్టు కంటాక్టులో పేర్కొనబడిన నిబంధనలు, షరతులపైన 1956 కంపెనీల చట్టం 370 సెక్షన్ ఉద్దేశ్యం ప్రకారం అదే మేనేజిమెంటుకు ఏర్పాటుకై కంపెనీ ఓరియంట్ పేపర్ మిల్స్ లిమిటెడ్‌నుండి మరియు కంపెనీకి ముడిపదార్థములు మెషినరీ, మెషినరీ భాగములు, స్టోర్స్, కెమికల్స్, ఇతర వస్తువుల పొందుట లేక నష్టయికి కంపెనీ డైరెక్టర్లు లేక మేనేజింగ్ ఏజంట్లకు అధికారంగలదని ఇందుమూలమున తీర్మానించనైనది"

బోర్డు అనుమతిన

ది సిర్పూర్ పేపర్ మిల్స్ లిమిటెడ్

పి. ఎల్. భండారి,
కార్యదర్శి

నోటు కంపెనీ సభ్యుడు సమావేశమునకు హాజరై వోటు చేయవచ్చును. మరియు తన తరపున హాజరై వోటు చేయుటకు ప్రాక్సీని నియమించవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడై వుండనవసరంలేదు.

1956 కంపెనీల చట్టం 128 సెక్షన్‌లో కోరబడిన ప్రకారం వివరదాత్మకమైన జాబితాను కంపెనీ వాటాదార్లకు పంపనైనది.

ఆహ్లాదకరమైన ఆంధ్ర మాంసాహార భోజనమునకు

దయచేయండి:

బసంత్ హోటల్

అజంతా కూల్‌డ్రింక్స్ మేడపైన

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

3 రోజులు మాత్రమే

విజయ ప్రొడక్షన్స్: **మాయాబజార్** (తెలుగు)

దర్శకత్వం: కె. వి. రెడ్డి. సంగీతం: ఘంటసాల.

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, ఎస్.వి. రంగారావు, రేలంగి, గుమ్మడి, సంధ్య, రమణారెడ్డి.

మనోహర్-సికింద్రాబాద్

ప్రతిరోజు ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి!

మూడవ వారపు విడుదలకు

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్-హైదరాబాద్ ప్రతిరోజు 3 ఆటలు:

ప్యారడైజ్-సికింద్రాబాద్. ప్రతిరోజు 2 ఆటలు:

—వాణి రిలీజ్.

నేటి రాత్రి

పుష్ప పిక్చర్స్:

చిత్రలేఖ

(ఈస్ట్‌మన్ కలర్)

తా: అశోక్‌కుమార్, మీనాకుమారి, ప్రదీప్‌కుమార్, మిక్రోముఖర్జీ, ప్రీతిబాల, అనిలచంద్ర దేవ్, నీత, బేలాబోస్, మహామూద, నూతన తారలు పరిచయం.

దర్శకత్వం: కేదార్ శర్మ. సంగీతం: రోషన్.

పాటలు: సాహిర్

నారంగ్ హైదరాబాదు — మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

అటల సమయములో అడ్వాన్స్ బుకింగ్.

—విజయ రిలీజ్.

8వ సంయుక్త వారం

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజనాల, రాజశ్రీ.

బసంత్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

2 రోజులు మాత్రమే

భరణీ పిక్చర్స్:

విప్ర నారాయణ

తా: నాగేశ్వరరావు, భానుమతి, రేలంగి

ఆజంతా-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—నవయుగ.

14వ సంయుక్త వారం

అనుపమ ఫిల్మ్స్ వారి:

ఉయ్యాల జంపాల

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి.

రీగల్-ఖైరతాబాద్

ఆటలు: 6-30, 9-30.

భారత్ మహబూబ్‌నగర్ — దిల్‌కుష్ లోధన్

శశిమహల్ - రాయచూర్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

ఆఫ్రికాలో చైనా విద్రోహక చర్యల పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 28

ఆఫ్రికా దేశాలలో గోరిల్లా దళాలకు శిక్షణ యివ్వటానికి చైనాగట్టిగా శిక్షణ పొందిన టెక్నీషియన్‌లను కనీసము 800 మంది చైనావంపిందనీ, ఆ దేశాలలో పాశ్చాత్య దేశాల ప్రాబల్యాన్ని తగ్గించటానికి దీర్ఘకాలిక పథకంలో భాగంగా చైనా ఈవిధముగా చేసిందనీ, బ్రిటిష్ పత్రికలు చాలా వాటిలో ఒక వార్త ప్రచురించబడింది.

కిందటేడు ఆఫ్రికా దేశాలలో పర్యటించి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి చౌ-ఎన్-లై జారీచేసిన ఉత్తరవుల ఫలితమే యిదనీ ఆ వార్తలో వుంది.

"ఆఫ్రికా దేశాలలో చైనీయుల సంఖ్య యితరవారితోపోలిస్తే తక్కువే అయినప్పటికీ, ఆ దేశాలలో పెద్ద పెట్టున దౌర్జన్యాన్ని సృష్టించడమే వారి ప్రథమ లక్ష్యమని, పాశ్చాత్య నిపుణులు భావిస్తున్నారు. ఆఫ్రికా దేశాలలో కల్లోల స్థితి యేర్పరచటానికిగాను గోరిల్లా దళాలకు శిక్షణయివ్వటంలో చైనా పథకాలు ప్రస్తుతం నిమజ్జనలై వున్నారని నమ్మబడుతున్నదని" ఆ వార్తలో చెప్పబడింది.

చైనీయులు ఆకాంక్షిస్తున్నట్టి తీవ్ర విద్రోహచర్యలు దౌర్జన్యాలకు దారితీసే సూచనలు కనిపిస్తున్నాయని ఒక పత్రిక వ్రాసింది.

చైనా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ఆఫ్రికా వ్యవహారాల విభాగము అభివృద్ధి పరచబడిందనీ, కెయిరో, అక్రా, దార్-ఎస్-సలాములో దీనికి శాఖ ప్రధాన కార్యాలయాలు యేర్పాటు చేయబడినాయని మరో వార్తలో వుంది.

టూరిస్ట్ విశ్రాంతి గృహాల రిజర్వేషన్

హైదరాబాద్, మార్చి 28

సమాచార పౌర సంబంధాల శాఖ అధీనంలో ఉన్న ప్రతిటూరిస్టు విశ్రాంతి గృహంలోని ఒకగదిని ముందు వచ్చిన వారికి ముందుగా ఇవ్వడం ప్రాతిపదికపై రిజర్వుచేస్తారు.

దిగువ తెలిపిన టూరిస్టు విశ్రాంతి గృహాలు సమాచార పౌర సంబంధాల శాఖ అధీనంలో ఉన్నాయి.

భద్రాచలంలోని ఉన్నతాదాయ వర్గం విశ్రాంతిగృహం, ఆలంపురములోని స్వల్పాదాయవర్గం విశ్రాంతి గృహం, భద్రాచలములోని స్వల్పాదాయవర్గం విశ్రాంతి గృహం, ఉన్నతాదాయ వర్గం విశ్రాంతిగృహము, రామప్పలోని ఉన్నతాదాయ వర్గము విశ్రాంతి గృహం. పాకాలలోని ఉన్నతాదాయ వర్గము విశ్రాంతి గృహం, ధర్మపురిలో స్వల్పాదాయ వర్గం విశ్రాంతిగృహం, ఉస్మాన్ సాగర్‌లోని స్వల్పాదాయ వర్గంవిశ్రాంతి గృహం శ్రీశైలంలోని విశ్రాంతి గృహం, మహానందిలోని విశ్రాంతిగృహం, చిత్తూరు, హార్సిలికొండలోని విశ్రాంతి గృహం, అనంతపురం, లేపాక్షిలోని టూరిస్టులాడ్జ్, అహోబిలంలోని విశ్రాంతి గృహం, సింహాచలంలోని విశ్రాంతిగృహం ఎత్తిపోతల జలపాలవద్ద విశ్రాంతిగృహము, అమరావతిలోని స్వల్పాదాయ వర్గం విశ్రాంతి గృహం.

—

గ్రామీణ విద్యుదీకరణ

హైదరాబాద్, మార్చి 28

మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ తాలూకా కాల్వకోలె గ్రామములో వ్యవసాయ, పారిశ్రామిక, గృహావసరాల నిమిత్తమూ, విద్యుదీకరణ నిమిత్తమూ రూ. 1,05,010 లక్షల్ అంచనాతో విద్యుచ్ఛక్తి సౌకర్యము కలిగించే ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తి బోర్డు చీఫ్ ఇంజనీరు అంగీకరించారు.

అంజలి-సికింద్రాబాద్

నేడు, రేపు, బుధవారం

ఉ॥ 10-15 గం.

జీవితము

(క్రొత్త ప్రింటు)

తా: వైజయంతిమాల.

1-4-65 నుండి: "రాఖి"

25 వ రజతోత్సవ వారం

వి.ఎస్.ఎస్. ప్రొడక్షన్స్

రామదాసు

ఇల్లు అమ్మబడును

విజయలక్ష్మి-అమీర్‌పేట్

ఆటలు: 6-00, 9-30

చిత్రసమీక్ష:

"చా చా చా"

పాశ్చాత్య రాక్ అండ్ రోల్ - రుంబా నృత్యాలు చూడాలంటే ఒకసారి 'చా చా చా" చూడవలసిందే. కాని ఈనృత్యాలు భారతీయ యువకులు చూస్తూంటే ఏదో వెలితి, ఏదో ఎబ్బెట్టు తనం కనపడక మానదు. అయినా భారతదేశములోని మహానగరాల్లో కూడా పారిశ్రామిక అభివృద్ధి జరిగి, వ్యాపార వాణిజ్యత్వం పెరుగుతున్న చోట యువతీ- యువకుల జీవితాలు వినోదం వేటలోనే జీవితాలు గడుపుతూ వుంటాయి.

నేటి నగర జీవితాల్లో క్లబ్బులు సాయంత్రాలని ఆక్రమించుకొని వున్నాయి. ఆ క్లబ్బుల్లో మోడర్న్ డ్యాన్స్‌లు, ప్రేమలు, జూగుడు ఇవన్నీ విడదీయలేని భాగాలు. పొద్దంతా ఆఫీసుల్లో ఉద్యోగాలు, సాయంత్రాలు క్లబ్బులో నృత్య సంగీతాలు (ఏదోఉదాత్తభావములో కాదు) ఇది నేటి నగరజీవితం.

భవదీప్ వారి "చా చాచా" నిర్మాత దర్శకుడు- కథా- మాటల రచయిత శ్రీ చంద్రశేఖర్ ఈ వినోద చిత్రము ద్వారా ఏదో సందేశం ఇవ్వాలని ప్రయత్నించారు కాని నాయకీ-నాయకులు ఇంకా ఇతర పాత్రలన్నీ కృత్రిమంగా కనపడి, వారి నటనలో యెక్కడా సహజతగాని, నిండుతనం గాని కనపడవు.

ఒక ధనికకుటుంబములో ఒక తల్లి మినహాయించి ఆడపిల్లలు-మగపిల్లలు తండ్రి గారాబంతో ఆధునిక క్లబ్బు జీవితాలకు ప్రతినిధులుగా కనపడతారు. వారిమధ్య ఒకగుడ్డి హరిజన యువకుడు ప్రవేశిస్తాడు. అతన్ని జాగుచేయిస్తారు. ఇక వారి మధ్య కృత్రిమజీవితానికయి సంఘర్షణసాగుతుంది. నాయకీ- నాయకులు విడిపోతారు. మళ్ళీ చివరికి కలుస్తారు. అసహజమైన సన్నివేశాలు, అసహజమైన హావభావాలుమగవాళ్ళ-ఆడవాళ్లు శారీరకప్రదర్శనలు. అంతా ఏదో ఎబ్బెట్టుతనం.

అయినా వాన్ షిప్లె గెటార్ వాద్యం ఒకటిఈఅతినూతననృత్యాలకు (బహుశా పిచ్చి గంతులు అనవచ్చు కొందరు) జీవంపోసింది. స్విమ్మింగు పూల్ దృశ్యాలు వగయిరా కూడా వున్నాయి.

ఈ చిత్రములో బాట్ డోర్ దృశ్యాలు బొంబాయి, హైదరాబాదు కాశ్మీర్‌లలో చిత్రించారు.

ఈచిత్రం మొత్తంపై సగటు మనిషికి వినోదాన్ని సమకూరుస్తుంది ఎక్బాల్ ఖురేషి సంగీతం చిత్రానికి ప్రాణంపోసింది. మక్దుంమొహియుద్దీన్ ప్రఖ్యాతగజల్ "ఎక్ చమేలికే మండవేతలే, దోబదన్ ప్యార్‌కి ఆగ్ మెజల్ గయే"లో కవిత్వంతోపాటు సంగీతం మధురంగా సమన్వయించబడింది. ఇక నిరజ్-ప్రానిన రెండు గీతాలు "వోహమ్‌నథి, వో తుమ్ నథి"— "సుబహాన అయీ, శామ్‌న అయీ" కూడా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటాయి.

ఈచిత్రములో చంద్రశేఖర్ నాయకుడుగా, హెలెన్ నాయకిగా ఇంకా బేలాబోస్, ఓంప్రకాశ్, ఇఫ్ తేకర్ ఆగా, ఓ.పి- రల్హన్ మొదలయిన వారు నటించారు. నగరములోని దిల్షాద్- అలంకార్ థియేటర్లలో ఈ చిత్రం ప్రదర్శించబడుతూ వుంది.

—

ఢిల్లీలో కూచిపూడి ఉషాపరిణయం

న్యూఢిల్లీ, మార్చి 28

భారత ప్రభుత్వ రేడియో సమాచార మంత్రిత్వశాఖవారి "సాండ్ డ్రామా" విభాగపు ఆర్యర్యమున నిర్మింపబడిన 9వ.వార్షిక నాటకోత్సవ సందర్భమున "రంగ్ మంచ్" నాటకశాలలో కూచిపూడి"సిద్ధేంద్ర కళా క్షేత్రము" వారిచే శ్రీ బుద్ధా నాంద కత్వమున "ఉషాపరిణయ" నృత్య నాటిక రసవత్తరముగా ప్రదర్శింపబడినది. ఈ నాటకమునకు శ్రీ మొసలి కంటి తిరుమలరావు, శ్రీ పెండెకంటి వెంకట లిచ్చయ్య మొదలైన పార్లమెంటు సభ్యులు, పత్రికా ప్రతినిధులు సంగీతనాటక శాస్త్రజ్ఞులు వచ్చారు. 'ఉష'గా వేదాంతం సత్యనారాయణ శర్మ అత్యంత ప్రతిభావంతముగా నటించారు. బాణాసురునిగా శ్రీ మహాంకాళి శ్రీరామశర్మ నటన అద్భుతముగావుంది. సూత్రధారిగా శ్రీ పసుమర్తి వేణుగోపాలకృష్ణశర్మ రసవత్తరముగా నటించి తమగానమాధురిలో శ్రోతలను విశేషముగా రంజింపజేశారు.

ఈకార్యక్రమ నిర్వహణకు లెఫ్టినెంట్ కర్నల్ హెచ్. వి. గుప్త, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి. ఎస్. రామారావు ఎంతో కృషిచేశారు.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ వజ్రోత్సవ ప్రత్యేక వ్యాసం

60 ఏళ్లుగా ప్రశంసనీయం కలిగిన నిర్వహిస్తున్న భారతవ్యవసాయ పరిశోధనా సంస్థ

నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల డిమాండ్లు

శాసనసభ్యుల మద్దతు

హైదరాబాదు, మార్చి 26

నిన్న గౌరవనీయులు "చాల్ అలెన్షను దినము" సందర్భమున జరిగిన సమావేశములో నాన్ గజిటెడు ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి మద్దతు నిస్తూ ఉభయసభలకు చెందిన పెక్కు శాసనసభ్యులు ప్రసంగించారు.

ఎన్.జి.ఓ. సంఘాధ్యక్షుడు శ్రీ శ్రీరాములు ఇతరరాష్ట్రాలలో జరుగుచున్న ఆందోళనలకన్న తమఉద్యమము చాల శాంతియుతముగ ప్రారంభించబడుచున్నదని, మద్రాసు, మైసూరు, ప్రభుత్వాలు దాసకమిషన్ సిఫారసుల నమలుపరుస్తూ, ఏఆందోళన లవసరం లేకుండానే తమ ఉద్యోగుల జీతభత్యాలను హెచ్చించినందులకు అభినందనీయులని, ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏ విధమయిన చర్యలు గయికొనకపోవడము వలననే తాము "చాల్ అలెన్షన్" దినాన్ని జరుపవలసి వచ్చిందని చెప్పారు ప్రస్తుతము నియమించబడిన ఏకసభ్య ఏకకమిషను ఈవిషయాలను పూర్తిగా పరిశీలింపజాలదని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

ఉపాధ్యాయుల గిల్టుకు చెందిన శ్రీ కె.వి.అయ్యర్ ఎస్.జి.టి.లు నిజాయితీతో పనిచేస్తున్నారు కావున వారికి న్యాయం చేకూర్చడము అవసరమని నొక్కి చెప్పారు.

శాసన సభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తి జీవన వ్యయప్రమాణములోని పెరుగుదల కనుగుణ్యముగా జీతాలు హెచ్చింపబడాలని, శ్రీకూర్మా ఛార్యులు కనీస వేతనము నిర్ణయించబడాలని శ్రీభాట్టం శ్రీరామమూర్తి దేశ పునర్నిర్మాణ కార్యక్రమములో ముఖ్యపాత్రనిర్వహిస్తున్న ఉద్యోగులు సక్రమముగా చూడాలని ప్రసంగించారు.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ

డా. బి.పి. పాల్

(భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టరు)

పరిశోధనా సంస్థ

పరిశోధనా సంస్థల వయస్సునుబట్టి యించడానికి అనేక పద్ధతులున్నాయి. దాని పుట్టుక దగ్గిరనుంచీ వరుసగా ప్రతియేటా అసంఖ్యాకమైన అభివృద్ధినీ, ఆ సంస్థలో పనిచేసే సిబ్బందిపై దానిప్రభావం మొదలయినవి కొలిచి రుచిచడం వేరొకపద్ధతి. ఆ పరిశోధనా సంస్థ ప్రజలకు కలిగించిన ప్రయోజనాలు బేరీజువేయడం యింకొక పద్ధతి. వీటిలో ఏ కోణము నుంచి చూచినా భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ 60 ఏళ్ళ చరిత్రలో అద్భుత విజయాలను సాధించిందని చెప్పకతప్పదు.

అరవై ఏళ్ళకింద కొద్దిమంది పరిశోధకులతో మారు మూల నెలకొల్పబడిన ఈసంస్థ యిప్పుడు శాఖోపశాఖలుగా విస్తరించి ప్రపంచంలోఅత్యుత్తమసంస్థలలో ఒకటిగా పరిణమించింది.

ఆ సంస్థను నెలకొల్పిన మొదటిలో పర్యముఖశాస్త్రవేత్తల సేవాసహకారాలు దానికి లభించాయి. రసాయనిక శాస్త్రవేత్త లీథర్, కీటకశాస్త్రవేత్తలు మాక్స్‌వెల్ లిఫ్రాయ్, ఫ్లెచర్, మొక్కల పెంపకం శాస్త్రంలో నిష్ణాతులు అల్బర్టు హోవార్డు, ఆయన సతీమణి వారిలో ముఖ్యులు. అట్టి మహనీయుల సేవల ఫలితంగా ఈపరిశోధనా సంస్థకు అతి కొలది కాలములోనే ప్రపంచ పరిగణన లభించింది.

1911 నుంచి ఈ సంస్థ విడుదల చేస్తున్న పూసా గోధుమ విత్తనాలు, పూసా రాత్ పాడి పశువులూ, 1928 లో తయారుచేసిన పంచదార చెరుకు విత్తనాలూ, పొగాకు పదును చేయడానికి 1924 లో కనుగొన్న పద్ధతి దేశ ప్రజలకు యెంతో మేలు చేకూర్చాయి. ఈ విజయాలు పంచదారను దిగుమతి చేసుకోకపోగా ఎగుమతిచేయగల స్థోమత రావడానికి, వర్జీనియా పొగాకు ఎగుమతి చేయగలగడానికి మనకు అవకాశాలు కల్పించాయి. గ్రామ ప్రజల ఇంధన అవసరాలను తీర్చినమీదట ఆవుపేడనుంచి వాయువును తయారుచేసే యంత్రాన్ని కనుగొనడం మరొక అపూర్వ విజయం.

ఈ సంస్థ ఆదిలో రూపొందించిన గోధుమ విత్తనాలు మేలురకానివే అయినా తెగుళ్ళను నిరోధించేశక్తి వాటికి లేదు. మూడు రకాల పంటతెగుళ్ళను నిరోధించే శక్తిగల యస్.పి. గోధుమ విత్తనాలను ఈసంస్థ రూపొందించింది. ఈ విత్తనాలు వేస్తే ఎకరా పంట 40-42 మణుగుల వరకూ ఉండగలదు. రసాయనిక ఎరువులను వివరీతముగా వేసి నాటట్టుకోగల లావు పాటి కంకులువేసే కురచ గోధుమ మొక్కను పెంచడానికి ఈ సంస్థవారు కృషి చేశారు. మెక్సికోనుంచి కురుచ గోధుమ మొక్కలను తెచ్చి యిక్కడ నాటారు.

అమెరికాలోని మిశ్రమ మొక్కలన్నవలన కలుగుతున్న ప్రయోజనాలను గుర్తించి మొక్కజొన్న తదితర కాయధాన్యాల విషయంలో మిశ్రమ విత్తనాలను ఈ సంస్థ తయారుచేసింది. ఎనిమిది రకాల మిశ్రమమొక్కజొన్న విత్తనాలు, జొన్న విత్తనం ఒకరకం, సజ్జలు ఒకరకం, ఈ సంస్థ రూపొందించింది. మామూలు మొక్కజొన్నవిత్తనాలు వేస్తే ఎకరా దిగుబడి 12 లేక 14 మణుగులు మించేదికాదు. ఈమిశ్రమ మొక్కజొన్నల వలన ఎకరాపంట 60 నుంచి 75 మణుగులకు పెరిగింది. ఫలితంగా మూడునెలల పంటకాలంలో ఎకరా ఆదాయం 150 నుంచి 450 వరకూ పెరిగింది. మామూలు విత్తనాలు ఉపయోగిస్తే ఎకరాకు 12 లేక 14 మణుగులు పంట పండితే మిశ్రమ జాతి విత్తనాలు ఉపయోగిస్తే 60 లేక 75 మణుగులు పండుతుంది. అంటే రైతుకు పెట్టుబడి 150 నుంచి 450 రూపాయలు లాభంవస్తుంది. రసాయనిక ఎరువులు, వాడుకచేసే ఆధునికపద్ధతులతో వ్యవసాయం కొనసాగించడానికి 78 లక్షల ఎకరాలను సర్వే చేయడము జరుగుతున్నది.

పంటతెగుళ్లు నివారించడానికి వేపగింజల రసంనుంచి ఒక పదార్థాన్ని తయారు చేశారు. ధాన్యం నిలవచేయుటకు పోలిథీన్ పూతపూసిన మట్టిగానే పేర్కొనదగ్గవి. గింజలులేని పూసా బ్రాడపళ్ళు, కొత్తరకము గులాబీ పువ్వులూ ఈ సంస్థవారు రూపొందించారు.

1949 నుంచి ఢిల్లీకి చుట్టుపక్కల గ్రామాలలో ఈ సంస్థ ప్రశంసనీయమైన కృషిని నిర్వహిస్తున్నది. కొన్ని గ్రామాలను ఎంచి, విత్తనాల ఉత్పత్తి ప్రధానముగా ఆ గ్రామాలలో కృషి జరుగుతున్నది. ఈ సంస్థ పోస్టుగ్రాడ్యుయేటుశిక్షణకూడా ఇస్తున్నది. ఇప్పటికి 500 మంది విద్యార్థులకు పి. హెచ్. డి. లేక యం.యస్.సి. డిగ్రీలు ఇచ్చారు. ప్రస్తుతం 400 మంది విద్యార్థులు వివిధ కోర్సులలో ఉన్నారు. ఆసియా దేశాలవారేగాక, యూరప్, అమెరికాలకు చెందిన విద్యార్థులు కూడా యిక్కడ ఉన్నత శిక్షణ పొందుతున్నారు.

మన సంప్రదాయాలతో పరిశోధనా కృషిని నిర్వహిస్తూ విద్యావిషయంలో స్వేచ్ఛాయుత పద్ధతిని పాటిస్తున్న భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ భవిష్యత్‌లో విశేషాభివృద్ధిని సాధించడానికి మహత్తర అవకాశాలున్నాయి.

—

వరంగల్ కల్లుగీత కార్మికుల సహకార సంఘం

హైదరాబాద్, మార్చి 28.

వరంగల్ కల్లుగీత కార్మికుల సహకారసంఘం అద్దెలు, చెట్లపన్నులు, జరిమానాలు మొదలగువాటి క్రింద ఎక్సయిజుశాఖకు రూ. 3,28,768 బకాయి ఉన్నదని, ఈ విషయమై వెంటనే దర్యాప్తుజరిపి సభ్యులవద్దనుండి ఇవి సేకరించబడినవా లేదా, లేక సేకరించబడినధనము దుర్వినియోగము చేయబడినదా అన్న విషయములు నిర్ణయించవలసినదిగా డిప్యూటి రిజిస్ట్రారుకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టము 51 సెక్షనుననుసరించి ఆదేశాలివ్వబడినవని, నిన్న శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయములో రాష్ట్ర సహకారశాఖమంత్రి శ్రీ తోటరామస్వామి, శ్రీ వావిరాల గోపాలకృష్ణయ్య, తదితరులకు తెలిపారు.

రంజీట్రాఫీ సెమీఫైనలు:

హైద్రాబాదు 615 ఉత్తర ప్రదేశ్ 140-6

మహేంద్రకుమార్‌చే డబుల్ సెంచరీ

హైదరాబాద్, మార్చి 28

స్థానిక ఫతేమైదాన్ స్టేడియంలో హైదరాబాద్, ఉత్తరప్రదేశ్ క్రికెట్ జట్లకుమధ్య జరుగుతున్న రంజీట్రాఫీ సెమీఫైనల్ మ్యాచ్‌లో నేడు రెండవ రోజున ఆటముగిసే సమయానికి ఉత్తరప్రదేశ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఆరువికెట్లనష్టానికి 140పరుగులుచేసింది. అంతకు క్రితం హైదరాబాదు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆలౌటుకు 615 పరుగులు సాధించింది. లంచ్ విరామ సమయానంతరం ఒకగంట తరువాత హైదరాబాదు తొలి ఇన్నింగ్స్ ముగిసింది. ప్రముఖ ఆల్‌రౌండర్ మహేంద్రకుమార్ డబుల్ సెంచరీ వజీర్ యార్ ఖాన్ సెంచరీ సాధించడం స్కిప్పర్ జయసింహ మూడువికెట్లు కడగొట్టడం ఈవేళ ఆట ముఖ్యాంశాలు ఉత్తర్ ప్రదేశ్ జట్టు నాయకుడు శుక్లా 60 పరుగులు చేయడం, మూడువికెట్లు తీసుకోవడం కూడ చెప్పుకోదగిన విశేషమే.

ఉత్తరప్రదేశ్ ఫాలోఆన్ తప్పించుకోడానికి ఇంకా 275 పరుగులు చేయవలసివుంది. కాగా నాలుగు మొదటి ఇన్నింగ్స్ వికెట్లుమాత్రము మిగిలివున్నాయి. స్కిప్పర్ శుక్లా వ్యక్తిగతముగా 60 పరుగులు చేయడం, లక్ష్మి హజారియాతోకలిసి ఆయన అయిదు వికెట్లు జంటగా 98 పరుగులు సాధించటము జరిగినట్లయితే ఉత్తర్ ప్రదేశ్ పరిస్థితి మరీతిసికుట్టుగా వుండేది. ఉత్తరప్రదేశ్ కేవలము 37 పరుగులకే 4 వికెట్లను కోల్పోవటం జరిగింది,

ఇప్పటివరకు మీడియంఫాస్టు జయసింహ 36 పరుగులు ఇచ్చి 3వికెట్లనూ, ఆఫ్ స్పిన్నర్ జయరామ్ 17పరుగులు ఇచ్చి 2 వికెట్లనూ పడగొట్టారు. పాలర్ 36 పరుగులకు ఒక వికెట్ తీసుకున్నాడు.

మహేంద్రకుమార్ తన 205 పరుగులను 298నిమిషాలలో సాధించాడు. ఆయన 33ఫోర్స్‌కొట్టాడు. వజీర్ యార్ ఖాన్ 109 పరుగులను 192 నిమిషాలలో చేశాడు. ఆయన 12బౌండరీలు కొట్టాడు. వీరుభయులూ కలిసి ఏడవ వికెట్ జంటగరిష్ఠ పరుగులసంఖ్యకు కొత్త ప్రమాణాన్ని నెలకొల్పారు.

జ్ఫర్ అలీ, దత్తియాలచే 1946-47 సంవత్సరంలో సి.పి. బెరార్‌లకుమధ్య జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ జంట గరిష్ఠ పరుగుల సంఖ్యగా 171 స్థాపించబడగా ఇప్పుడు వీరు 207 పరుగులు చేశారు.

నిన్న ఆట ముగిసివేళకు 6 వికెట్ల నష్టానికి 384 పరుగులు చేసిన హైదరాబాదు ఈవేళ లంచ్ వరకు రెండు గంటలసమయంలో 153 పరుగులు చేసింది. లంచ్‌కిపూర్వం చివరి ఓవర్‌లో మహేంద్రకుమార్ బౌటయ్యాడు. అప్పుడు జఫర్ అలీబేగ్ వచ్చాడు. 30పరుగులు యన నష్టమించాడు. ఆవెంటనే వసీద్ ఔట్ అయ్యాడు. జయరామ్ రన్ ఔట్స్ కావడముతో హైదరాబాదు తొలి ఇన్నింగ్స్ సమాప్తమయింది. ఆయన 5 పరుగులుచేశాడు. కలీముల్లాహ్ 15 పరుగులుచేసినాఔట్ బాట్స్‌మన్‌గా మిగిలాడు.

ఉత్తరప్రదేశ్ మొదటిఇన్నింగ్స్‌ను ఎస్. షన్ముగం, వికెట్ కీపర్ బాట్సుమన్ ఎం. చిస్తీలు ప్రారంభించారు. స్కోరు 24 కు చేరుకున్నప్పుడు చిస్తీ 5పరుగులు మాత్రంచేసి ఔటయ్యాడు.

జయసింహ బౌలింగ్‌లో ఎం.ఎల్.బేగ్ బంతి పట్టుకోవడంవలన ఆయన ఔటు కావడం జరిగింది. అదే స్కోరు మీద షన్ముగం కూడా నిష్క్రమించాడు. తరువాత జయసింహ బౌలింగ్‌లోనే ఉ. ప్రదేశ్ మూడవ వికెటు పడింది. ఈ పర్యాయం వినోద్‌గుప్త తీరోమీదనే తిరుగుముఖం పట్టాడు. ఐతే స్కోరు పైన సాబిర్, వెంకటరమణమూర్తి (9) ని ఔటుచేశాడు.

ఐదవ వికెటుఅంటగా అమోఘంగా ఆడిన ఆనంద్ శుక్లా జయరామ్ బౌలింగులో ఎల్.బి.డబ్ల్యు.చే ఔటయ్యాడు అతని అనంతరం వచ్చిన మహమ్మద్ తారిఫ్ (2) ను కూడా జయరామ్ (ల్లన్) బౌల్ చేశాడు. లక్ష్మి హజారియా 20 పరుగులు ఆడగా ఖాసిమ్ 3 పరుగులు చేసి ఆడుతున్నారు.

స్కోరు: హైదరాబాదు మొదటి ఇన్నింగ్స్: 615; ఉత్తర ప్రదేశ్ ఆరు వికెట్ల నష్టానికి 140.

31-3-65 న గొప్ప విడుదల

బాబూ మూవీస్ సమర్పించు:

తేనె మనసులు

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు — నిర్మాత: సి. సుందరం — సంగీతం: కె. వి. మహాదేవన్

దీపక్ మహల్ హైద్రాబాద్ — అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30.

ఉదయం 11-0 నుండి 1-0 గంట మధ్య రెండు థియేటర్లలో అడ్వాన్సు బుకింగ్.

మరియు శ్రీనివాస్ వరంగల్ — పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్

—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్.

1-4-65 గురువారం మ॥ 12-30 గం॥

గొప్ప విడుదల

నృత్య, సంగీత, ఖవాలీలతో వినోదాన్నిచ్చే ఉత్తమ చిత్రం

పింకీ ఫిల్మ్స్:

షేర్ దిల్

తా: రాజాసింగ్, ప్రవీణ్ చౌదరి, జయంత్, షకీలాబాను భూపాలి, ఖగ్‌జాన్, ప్రపంచప్రఖ్యాతమల్లయుద్ధనిపుణుడు, బిల్ రాలీ సన్

రచన, దర్శకత్వం: చాంద్ — పాటలు: హసన్ జైపురి — సంగీతం: సి. రామ్‌చంద

అశోక్-హైదరాబాద్. — మనోహర్-సికింద్రాబాద్.

గురు, శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30,

జగత్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి, నేడే చూడండి!

కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-30

దొరికితే దొంగలు

దర్శకత్వం: వి. సుబ్రహ్మణ్యం సంగీతం: రాజేశ్వరరావు

నవయుగ...



తా: నాగేశ్వరరావు, జమున, రేలంగి, రమణారెడ్డి, రాజబాబు, రాజశ్రీ, సూర్యకాంతం, రాజనాల, రాజశ్రీ.

1-4-65 నుండి: రీగల్-ఖైరతాబాద్

శ్రీ వాణీ ఫిల్మ్స్

నాదీ ఆడజన్మే

తారాగణం: ఎన్.టి.రామారావు, సావిత్రి, జమున

దర్శకత్వం: S.V. రంగారావు B.Sc. సంగీతం: ఆర్.సుదర్శనమ్

రహత్ మహల్-ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30.

మరియు సుందర్-ఖమ్మం — అలంకార్-మార్కాపేట్

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

గమనిక: నేడు 2 ఆటలు: 1-30, 6-0 గం॥

రేపు 8 ఆటలు:

1-4-65 నుండి: రీగల్-ఖైరతాబాద్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press, Hyderabad (A. P.)